www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
21.07.2024
సంపుటి:2 సంచిక:277

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# రహదారులే.. రాబడికి రాజమార్గాలు

## హైవేల వెంబడి ఓపెన్ ప్లాట్లకు డిమాండ్

- బెంగుళూరు, నాందేడ్ హైవేల వైపు ఓపెన్ ప్లాట్లకు ఆదరణ
- తక్కువ పెట్టుబడి, అధిక రాబడిని పొందేందుకు అవకాశం
- రియల్ రంగంలో రాణిస్తూనే.. సామాజిక సేవల్లో ఎస్ఆర్ఆర్ చేయూత
- ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ ఫ్రా ఎండీ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

..మిగతా 3 లో



# యూపీఎస్సీ చైర్మెన్ మనోజ్ సోనీ రాజీనామా

- వ్యక్తిగత కారణాలతో చేస్తున్నట్లు వెల్లడి
- 2029 వరకు సోనీ ఆ పదవిలో కొనసాగాల్సి ఉన్నది

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

యూపీఎస్సీ చైర్మెన్ మనోజ్ సోనీ రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆ రాజీనామాను ఇంకా అంగీకరించలేదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ శాఖ అధికారులు తెలిపారు. మనోజ్ సోనీ రాజీనామాకు చెందిన మరిన్ని విషయాలు అందాల్సి ఉన్నది. రాజీనామాను ఆమోదించడం చాలా సుదీర్ఘమైన ప్రాసీజర్ అని తెలిసింది. ప్రస్తుతం ఫోన్ కాల్స్‌కు ఆయన స్పందించడంలేదు. అయిదేళ్ల ముందే మనోజ్ సోనీ తన పదవికి రాజీనామా చేశారు. 2029 వరకు సోనీ ఆ పదవిలో కొనసాగాల్సి ఉన్నది. 2017 నుంచి యూపీఎస్సీలో సోనీ సభ్యుడి ఆ ఉన్నారు. 2023, మే 16వ తేదీన యూపీఎస్సీ చైర్మెన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. సోనీ రాజీనామాకు, ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ వివాదంతో లింకు లేదని కొన్ని వర్గాల ద్వారా తెలిసింది. చాన్నాళ్ల క్రితమే సోనీ రాజీనామా సమర్పించినట్లు తెలుస్తోంది. యూపీఎస్సీ కన్నా ముందు ఆయన మూడుసార్లు వైస్ ఛాన్సలర్‌గా చేశారు. డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో రెండు సార్లు, బరోడాలోని మహారాజా సయ్యాజిరావు యూనివర్సిటీకి ఓసారి వీసీగా చేశారు.



# మూసీ రూపురేఖలు మారుస్తాం

- లండన్‌లో థేమ్స్ నది తరహాలో అభివృద్ధి
- 1.5 లక్షల కోట్లతోపనులకు శ్రీకారం
- హైదరాబాద్ ను విశ్వనగరం చేస్తాం
- జంట నగరాల్లో విపత్తుల నిర్వహణ కోసం హైడ్రా
- హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యం
- గోపన్‌పల్లిలో కొత్తగా నిర్మించిన ఫ్లై ఓవర్ ప్రారంభం
- రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్:సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మూసీ అభివృద్ధికి సంపూర్ణ ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పారు. మూసీని చూడగానే ప్రజాప్రభుత్వం గుర్తొచ్చేలా తీర్చిదిద్దుతామని అన్నారు. రానున్న ఐదేళ్లలో ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు మూసీని సందర్శించేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకోసం త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేసి, రూ. 1.5 లక్షల కోట్లతో పనులకు శ్రీకారం చుడతామని ముఖ్యమంత్రి చెప్పారు. గోపన్‌పల్లిలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం (జూలై 20) మధ్యాహ్నం ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఉమెన్ బైకర్స్‌ను ర్యాలీని ప్రారంభించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధిపై కీలక వివరాలు తెలిపారు. మురికికూపంగా మారిన మూసీని సుందరీకరణ చేయడంతో పాటు హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జంట నగరాల్లో విపత్తుల నిర్వహణ కోసం

..మిగతా 2 లో



# మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు

- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది
- హైదరాబాద్ లో ముసురు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం తెలంగాణపై కూడా కనిపిస్తోంది. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు తెలంగాణ ముంచెత్తాయి. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కరీంనగర్, భూపాలపల్లి, నిజామాబాద్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. మిగిలిన జిల్లాల్లో పరిస్థితి సాధారణంగానే ఉంటుందని పేర్కొంది. శుక్రవారం తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల్లోల వర్షాలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.77 సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది. ఈ సీజన్‌లో సాధారణంగా రాష్ట్రంలో కురవాల్సిన దాని కంటే దాదాపు ఆరు సెంటిమీటర్లు ఎక్కువ కురిసింది.

**హైదరాబాద్‌లో వాతావరణం**

హైదరాబాద్‌లో రెండు రోజులుగా వర్షాలు పడుతున్నాయి. రాత్రి నుంచి హైదరాబాద్ వ్యాప్తంగా తుంపర్లు పడుతూనే ఉన్నాయి. దీని ప్రభావంతో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. శుక్రవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 28.2డిగ్రీలుగా కనిష్ఠ ఉష్ణోగ్రత 23.1డిగ్రీలుగా

..మిగతా 2 లో

# కెసీఆర్ కమీషన్ల కోసమే కాళేశ్వరం



- గత ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్లను నిర్లక్ష్యం చేసింది
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు డిజైన్ మార్చేశారు
- ఐదేళ్లలో కాళేశ్వరంతో 65 టీఎంసీలు ఎత్తిపోశారు
- మేడిగడ్డ బ్యారేజి కుంగిన విషయాన్ని కూడా బీఆర్ఎస్ నేతలు ఒప్పుకోవట్లేదు:మంత్రి ఉత్తమ్ కుమార్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కానీ, అంతకుముందే 16 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేలా రూ.38 వేల కోట్ల అంచనాతో కాంగ్రెస్ సర్కార్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టిందని గుర్తు చేశారు. అలాంటి ప్రాజెక్టును కేసీఆర్ పక్కకు నెట్టారని మంత్రి విమర్శించారు.



తుమ్మిడిహట్టి వద్ద నీరు లేదని ప్రాజెక్టు డిజైన్ మార్చేశారని, కేవలం కమీషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. ఢిల్లీలోని ఎన్డీఎస్ఏ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రెండున్నర గంటలపాటు చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఏం చర్యలుతీసుకోవాలి? భవిష్యత్‌లో ఎలా ముందుకెళ్లాలని అన్న విషయంలో చర్చించామని, సోమవారం ఇంజినీర్ల స్థాయిలో చర్చలు జరుగుతాయని వివరించారు.ఎక్కువ నిధులు కేటాయిస్తే ఎక్కువ కమీషన్లు వస్తాయని భావించారన్న మంత్రి ఉత్తమ్, కాళేశ్వరం ప్రాజెక్టుతో కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా పెరగలేదన్నారు. ఐదేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద కేవలం 65 టీఎంసీలు ఎత్తిపోశారన్నారు. ప్రాజెక్టులోని అన్ని పంపులు నడిస్తే కరెంటు బిల్లు రూ.13వేల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే,

..మిగతా 2 లో

# ఫైరవికారులకే సచివాలయ ఎంట్రీ

- రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే బీజేపీ రావాలి
- కేసీఆర్ తెలంగాణ నినాదం వదిలేశారు
- డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ నిలువునా మోసం
- కేసీఆర్ కుటుంబం పోయి, సోనియా కుటుంబం వచ్చింది
- దీన్నే మార్పు అంటారా? ఫిరాయింపులు చేయడమే మార్పా?
- 8 నెలల్లోనే రేవంత్ సర్కార్ వంచనకు గురిచేస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ నినాదం వదిలేశారని, ఉద్యమ సెంటిమెంట్ తో కేసీఆర్ అధికారంలోకి వచ్చాక తెలంగాణకు తీరని శోకాన్ని మిగిల్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద వనివారం బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహాధర్నాకు ముఖ్య అతిథిగా కిషన్ రెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించింది యువత అని, ఆత్మ బలిదానాలు,

..మిగతా 2 లో



# ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష

- బడ్జెట్ సమావేశాలపై చర్చ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు



# 9 గంటలకే స్కూల్ స్టార్ట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో పాఠశాలల వేళలను మారుస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక బడుల టైమింగ్స్‌కు అనుగుణంగా, ఉన్నత పాఠశాలల సమయాల్లోనూ మార్పు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఉన్నత పాఠశాల సమయాలను ఉదయం 9.30 నుంచి 9 గంటలకు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకే సాయంత్రం సైతం 4.45 కు బదులుగా 4.15 గంటలకు పాఠశాలలు పని వేళలు ముగుస్తాయని తెలిపింది. హైదరాబాద్, సికింద్రాబాద్ లో ట్రాఫిక్ సమస్యలకు దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం అమలులో ఉన్న పని వేళలు కొనసాగుతాయని పేర్కొంది. జంట నగరాల్లో ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యా డైరెక్టర్ ను విద్యాశాఖ ఆదేశించింది.

# రాష్ట్రంలో రాజ్యాంగహననం

- ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు
- రాజ్యాంగాన్ని రక్షిస్తామంటున్న రాహుల్ గాంధీ
- మరోవైపు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు
- మళ్ళీ ఉద్యమం నాటి తరహాలో భయానక వాతావరణం
- నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- మాజీ మంత్రి కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో రాజ్యాంగహననం జరుగుతోందని, తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని భారత రాష్ట్ర సమితి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ దృష్టికి తీసుకెళ్లింది. రాజ్ భవన్ గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం నిరుద్యోగుల సమస్యలతో పాటు పార్టీ ఫిరాయింపులు, ప్రొటోకాల్ ఉల్లంఘనల అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లింది. ఓవైపు రాజ్యాంగాన్ని రక్షిస్తామని చెబుతున్న రాహుల్ గాంధీ, మరోవైపు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారన్న కేటీఆర్ ఫిరాయింపులకు సంబంధించిన అన్ని అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.కాంగ్రెస్ చేస్తున్న

..మిగతా 2 లో




# ఆరుగురు ఐఏఎస్‌ల బదిలీ

- జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్

..మిగతా 2 లో



# మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

రిజిస్టర్ అయింది.
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణా, గోదావరి నదులుల్లో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టుల్లో జలకళ సంతరించుకుంది. జూరాల ప్రాజెక్టు నుంచి 37,905 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయానికి విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంలోకి 32 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రిజిస్టర్ అవుతోంది. ఆలమట్టికి వస్తున్న వరద నీటిని కూడా దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం నుంచి 68 వేల క్యూసెక్కులు జూరాలకు రిలీజ్ చేస్తున్నారు. గోదావరి ఉప్పొంగి ప్రవహిస్తూ ఉండటంతో కాళేశ్వరం ప్రధాన బ్యారేజీ మేడిగడ్డలోకి భారీగా వరదనీరు చేరుతోంది. మేడిగడ్డలోకి 3.41 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా... అదే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# రాష్ట్రంలో రాజ్యాంగహననం

మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగ విరుద్ధమైన పనులకు సంబంధించి అన్ని రాజ్యాంగబద్ధ సంస్థలు, అవసరమైతే రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఎలా తుంగలో తొక్కుతుందో గవర్నర్కు వివరించినట్లు తెలిపిన కేటీఆర్, విద్యార్థుల మీద నిర్బంధం, అణచివేత, అరెస్టు, అక్రమ కేసులతో తెలంగాణ ఉద్యమం నాటి తరహాలో భయానక వాతావారణం పునరావృతం చేస్తున్నారని చెప్పినట్లు పేర్కొన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్కు సంబంధించి వాళ్లిచ్చిన ప్రకటనలు, హామీలు, గ్రూప్స్ పోస్టులు పెంచుతామని హామీ ఇచ్చి పట్టించుకోవటం లేదని వివరించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ప్రోటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్కు వివరించినట్లు కేటీఆర్ చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలగరాదని, ఈ విషయమై తాను ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చెప్పినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల అంశంపై కూడా హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగుతానని చెప్పినట్లు కేటీఆర్ తెలిపారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి కూడా తన పరిధిలో ఉన్నంతవరకు తగిన విధంగా స్పందిస్తానని, భవిష్యత్లో విపక్షాలుగా ఎలాంటి ఇబ్బంది వచ్చినా తనను కలవాలని గవర్నర్ సూచించనట్లు చెప్పారు.
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్న కేటీఆర్, పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు లాభం వస్తుందని గతంలో అన్న సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు 4 నెలలు వాయిదా వేయడంతో ఎంత వాటా వస్తుందని ప్రశ్నించారు. యాదాద్రి ఆలయాన్ని ఆగమశాస్త్ర ప్రకారం అద్భుతంగా నిర్మించారని గవర్నర్ బీఆర్ఎస్ నేతలతో అన్నట్లు సమాచారం. పార్టీ అధినేత కేసీఆర్ ఆరోగ్యం గురించి కూడా ఆయన వాకబు చేసినట్లు తెలిసింది.

# ఆరుగురు ఐఏఎస్‌ల బదిలీ

**- జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రవాణా, గృహ నిర్మాణం, సాధారణ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్, సాధారణ పరిపాలన శాఖకు కార్యదర్శిగా బెనహర్ మహేష్ దత్ ఎక్కా నియమితులయ్యారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్గా ఎ.శరత్కు అదనపు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మి, విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శిగా హరీష్కు అదనపు బాధ్యతలు అప్పగించారు. హనుమకొండ స్థానిక సంస్థల అదనపు కమిషనర్ రాధిక గుప్తా మేడ్చల్కు బదిలీ అయ్యారు.

# మూసీ రూపురేఖలు మారుస్తాం

మొదటిపేజీ తరువాయి

హైడ్రా అనే సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా హైదరాబాద్ నగర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రకృతి విపత్తుల వేళ వేగంగా స్పందించి సాయం అందిస్తామని చెప్పారు. గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ద్వారా శేరిలింగంపల్లి అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. గోపన్‌పల్లిలో ఎకరం రూ. 100 కోట్లు పలుకుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ఇక్కడికి వచ్చిన ఐటీ, ఫార్మా సంస్థల వల్ల భూముల ధరలు పెరిగాయని వివరించారు. తెలంగాణకు 65 శాతం ఆదాయం జంట నగరాల నుంచే వస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు ఎవరు వచ్చినా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. దేశం నలుమూలల నుంచి ఎవరు వచ్చినా అక్కున చేర్చుకుంటున్నామని అన్నారు. మూసీని లండన్‌లో థేమ్స్ నది తరహాలో అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే చెప్పారు. మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలిని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. గోపన్‌పల్లిలో కొత్తగా నిర్మించిన వంతెన ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ అంటే అమ్మ లాంటిది

- రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్
- మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మలకు ఉంది

రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ అని, అనర్గళంగా మాట్లాడటం ఆయన నుంచే నేర్చుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరిగిన కమ్మ ప్రపంచ మహాసభల్లో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ సభలను నిర్వహించనున్నారు. సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కమ్మ అంటే అమ్మ లాంటిదని, మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందని పేర్కొన్నారు. తాను ఎక్కడ ఉన్నా కమ్మ సామాజిక వర్గం తనను అభిమానిస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ లైబ్రరీలో చదువుకున్న చదువే, తనను ఉన్నతస్థాయికి తెచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ ఇచ్చిన అవకాశాల వల్లే నేడు చాలా మంది రాజకీయాల్లో ఉన్నారన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంకీర్ణ రాజకీయాలే నేడు దేశాన్ని ఏలుతున్నాయని చెప్పారు. ఎన్టీఆర్ మద్దతుతో బీజేపీ రెండు సీట్లలో ఒక ఎంపీ సీటు గెలిచిందన్నారు. అమరావతి నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కమ్మల కృషిని ఎవరూ కాదనలేరని స్పష్టం చేశారు. అయితే కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కమ్మ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కమ్మల కష్టానికి గుర్తింపు, అవకాశాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. కమ్మ సంఘానికి ఇచ్చిన ఐదు ఎకరాల భూమికి ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమ్మ సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. సమస్యలను పరిష్కరించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.



# కెసీఆర్ కమీషన్ల కోసమే కాళేశ్వరం

మొదటిపేజీ తరువాయి

కరెంట్ బిల్లు రూ.వెయ్యి కోట్లు మాత్రమే ఉండేదని, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసినట్లు వివరించారు.మేడిగడ్డ బ్యారేజి కుంగిన విషయాన్ని కూడా బీఆర్ఎస్ నేతలు ఒప్పుకోవట్లేదని, ఎవరో బాంబు పెట్టి ఉంటారని సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని దుయ్యబట్టారు. కాళేశ్వరం విషయంలో ఏం చేయాలనే దానిపై ఇంజినీర్లతో చర్చిస్తున్నామన్న మంత్రి, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచన మేరకు ముందుకెళ్తున్నట్లు వివరించారు. రిపేర్లు చేస్తే, కాళేశ్వరం పనికి వస్తుందేమో పరిశీలిస్తున్నామని, బ్యారేజీ అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందికి వదలాలని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం గేట్లు ఎత్తాలని ఎన్‌డీఎస్ఏ చెప్పినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు.
బీఆర్ఎస్ దోపిడీ విధానానికి కాళేశ్వరం ప్రాజెక్టు బలైపోయిందని ఉత్తమ్‌కుమార్ విమర్శించారు. రాష్ట్ర ప్రజల అమూల్యమైన సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు దుర్వినియోగం కాకూడదని భావిస్తున్నామన్నారు. మరమ్మతులు చేసైనా ప్రాజెక్టును వినియోగంలోకి తేవాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. అన్నారం బ్యారేజీలో భారీగా సీపేజీ ఉందన్న ఆయన, ఏదైనా సరే నిపుణుల కమిటీ సూచనల ప్రకారమే ముందుకెళ్తామన్నారు. తుమ్మిడి హట్టి వద్ద అదనంగా ఒక ప్రాజెక్టు నిర్మించి తీరుతామని, గ్రావిటీ ద్వారా తక్కువ ఖర్చుతో నీరు తరలించేలా నిర్మిస్తామని తెలిపారు. కాళేశ్వరం ఉపయోగంలోకి వస్తే, దానిని కొనసాగిస్తామని మంత్రి వివరించారు.

# ఫైరవికారులకే సచివాలయ ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి



త్యాగాలు చేసింది వారేనని, తెలంగాణ సాధన తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ తెలంగాణ సెంటిమెంట్ ను కేసీఆర్ వాడుకుని వదిలేశారని ఆయన మండిపడ్డారు. కాగా అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రేవంత్ సర్కార్ తెలంగాణ యువతను నయ వంచనకు గురిచేస్తోందని ధ్వజమెత్తారు. డిక్లరేషన్ల పేరుతో అనేక హామీలు ఇచ్చి తెలంగాణ సమాజాన్ని కాంగ్రెస్ నిలువునా మోసం, దోపిడీ చేస్తోందని విమర్శలు చేశారు. రైతు రుణ మాఫీ పేరుతో కాంగ్రెస్ రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శలు చేశారు. అరకొర రుణ మాఫీ చేసి రైతులకు శఠగోపం పెట్టారన్నారు. రైతులను మోసం చేయడమే కాక, క్షీరాభిషేకం చేసుకుంటారా అని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి అమలుకు ఎందుకు నోచుకోవడం లేదని ప్రశ్నించారు. సచివాలయంలోకి ఫైరవికారులకు మాత్రమే అనుమతి ఉందని ఆరోపించారు. అటు సిద్ధరామయ్య, ఇటు రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు సాగించేది ప్రజాపాలన కాదని, ముంచే పాలనను కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం పోయి, సోనియా కుటుంబం వచ్చిందని, కేసీఆర్ దోపిడీ పోయి, రాహుల్, రేవంత్ ల దోపిడీ వచ్చిందని కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారు. తెలంగాణలో మార్పు అంటే ఇదేనా? అని ఆయన ప్రశ్నించారు. గులాబీ జెండా పోయి, కాంగ్రెస్ జెండా రావడమే మార్పా? ఫిరాయింపులు చేసుకోవడమా మార్పా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ రేవంత్ రెడ్డి ఫిరాయింపులకు పాల్పడటం ప్రజాపాలన ఎలా అవుతుందని నిలదీశారు. ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఊరుకునేది లేదని, భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

# స్త్రీ నిధి సహకర సమఖ్యను పూర్తిగా ప్రక్షాళనం చేయాలి








Sri G. Vidya Sagar Reddy
Managing Director, Stree Nidhi

- లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్
- రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్..
- వందల కోట్ల కుంభకోణం పై సమగ్ర విచారణ జరిపించాలి
- దుర్వినియోగం చేసిన డబ్బులను రికవరీ చేయాలి
- శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి అవినీతిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేయాలి
- స్త్రీ నిధిని అడ్డాగా చేసుకొని కొనసాగుతున్న రిటైర్డ్ ఉద్యోగులను తొలగించాలి.

**మహబూబాబాద్ ,విశాలభారతి:**

స్త్రీనిధి సహకార సమాఖ్య ను పూర్తిగా తక్షణమే ప్రక్షాళన చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ డిమాండ్ చేశారు. 2009 సంవత్సరం కంటే ముందు మైక్రో ఫైనాన్స్ షేర్మల్ వారాల చిట్టీల వేధింపుల వలన దాదాపుగా 180 మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాబట్టి దీనిపై కేయూ (కాకతీయ యూనివర్సిటీ) ప్రొఫెసర్ వెంకటనారాయణ స్టడీ రిపోర్ట్ ప్రభుత్వానికి అందించి మహిళలకంటూ ప్రత్యేకమైన సంస్థ, అప్పులు ఇచ్చే సంస్థ ఉండాలని (PACS) మాదిరిగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. దీని ద్వారా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కిరణ్ కుమార్ రెడ్డి హయంలో , అప్పటి ప్రిన్సిపల్ సెక్రెటరీ రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రతిపాదనతో సెప్టెంబర్ 2011 లో స్త్రీ నిధి సంస్థను మహిళా సంఘాల సమాఖ్యలు మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క భాగస్వామ్యంతో స్త్రీనిధి సంస్థను స్థాపించారు. సంస్థ ప్రారంభం అయినప్పటి నుండి (సెర్ప్) బల్క్ ఫైనాన్స్ డైరెక్టర్ అయినా విద్యా సాగర్ రెడ్డిని స్త్రీ నిధి ఎండిగా అదనపు బాధ్యతలతో నియమించారు. కానీ విద్యాసాగర్ రెడ్డి గ్రూప్ 1 కేటగిరి కాదు, ఐఎఎస్ ఓం హోదా కాదు, ఇతను రిటైర్డ్ నాబార్డు ఏ జీ ఎం స్థాయి రిటైర్డు అయిన ఉద్యోగి. తన సామాజిక వర్గ రెడ్డిల అండదండలతో స్త్రీనిధి సంస్థలు ఎండిగా జాయిన్ అయ్యారు. జాయిన్ అయిన రోజు తమ జీతం 50 వేల రూపాయలు మాత్రమే..కానీ ఈ రోజున తానే జీతం పెంచుకొని 2 లక్షల 50 వేల రూపాయల వేతనాన్ని పెంచుకొని అదనపు అలవెన్స్ ల రూపంలో రెండు కార్లు, నలుగురు అటెండర్లతో మహిళలకు సంబంధించిన డబ్బులను అప్పనంగా దోచుకుంటున్నాడు.. 2019 వరకు (సేర్ప్) సీఈఓ ఆధ్వర్యంలో స్త్రీ నిధి సంస్థ యొక్క పనితీరు బాగుంది, కానీ విద్యాసాగర్ రెడ్డి తన ఏకచత్రాధిపత్యాన్ని కొనసాగిస్తూ సెర్ప్ ఉద్యోగుల యొక్క సేవలను నిలిపివేస్తూ స్త్రీ నిధిని అటానామస్ బాడీగా చిత్రీకరిస్తూ తన సామాజిక వర్గాన్ని సంబంధించిన రిటైర్డ్ ఉద్యోగులను సంస్థలో నోటిఫికేషన్ లేకుండా కన్సల్టెంట్ల పేరుతో అక్రమంగా నియామకాలు చేసి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా లక్షల్లో జీతాలు అప్పనంగా పంచుకుంటూ, స్త్రీ నిధిలో పనిచేసే ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వకుండా తనకు నచ్చిన జూనియర్ ఉద్యోగులకు ఎక్కువ వేతనం, సీనియర్ ఉద్యోగులకు తక్కువ వేతనం ఇస్తూ వివక్షత చూపిస్తూ అక్రమ బదిలీలు చేయడం, ప్రమోషన్లను నిరాకరించడం, ప్రశ్నించిన వారిని టార్గెట్ చేస్తూ తొలగించడం జరిగింది. ఇంటర్వ్యూ ద్వారా డిగ్రీలు, పీజీలు కష్టబడి చదివి ఇంటర్వ్యూ ద్వారా వచ్చిన పేద వర్గాల బిడ్డలను స్త్రీ నిధి సంస్థ నుండి తొలగించిన ఎండి విద్యాసాగర్ రెడ్డిని తక్షణమే ఎండి హోదా నుండి తొలగించి, ఆ సంస్థలో జరిగిన అవినీతి అక్రమాలను బయట పెట్టి జరిగిన కుంభకోణంపై విచారించి అవినీతి సొమ్మును రికవరీ చేసి తక్షణమే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపాలని లంబాడి హక్కుల పోరాట సంఘం డిమాండ్ చేస్తుంది. అదే గొర్రెల స్కామ్ లో గిరిజన బిడ్డ అయిన రామ్ చందర్ నాయక్ ను జైలుకు పంపడం జరిగింది. విద్యా సాగర్ రెడ్డిని ఎందుకు జైలుకు పంపడం లేదని ప్రభుత్వాన్ని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ ప్రశ్నిస్తుంది. ఎస్సీ ఎస్టీ బిసి కేంద్ర కార్పొరేషన్ తక్కువ వడ్డీకి అప్పులు తీసుకువచ్చి అదే వర్గాలకు ఎక్కువ వడ్డీకి అందరితో సమానంగా అప్పులు ఇవ్వడం చట్ట విరుద్ధం ఈ మిగులు చేసిన నిధులను విద్యాసాగర్ రెడ్డి ఎవరికి పంపకం చేశారో బయటపెట్టాలని, ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజనులందరూ కూడా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను 100% ఎందుకు ఇవ్వడం లేదో విద్యాసాగర్ రెడ్డి గారు వివరన్ ఇవ్వాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జనవరి 2024 లో స్త్రీ నిదిలో జరిగిన అక్రమాల పై డిపార్ట్మెంటల్ కమిటీ ద్వారా విచారణకు ఆదేశించానని తెలియజేసినారు. కానీ నేటికీ విద్యాసాగర్ రెడ్డిని ఎండి గా కొనసాగిస్తూ ఎంతవరకు విచారణ జరిపించారో తెలియజేయాలని ఎల్ హెచ్ పి ఎస్ విన్నవిస్తుంది. ఎండి విద్యాసాగర్ రెడ్డి తనకున్న వర్గ పలుకుబడితో, నిర్మల్ జిల్లా మాజీ మంత్రి ఓ రెడ్డి అండ దండలతో, మరియు చేవెళ్ల మాజీ మంత్రి అండదండలతో, మాజీ హార్టికల్చర్ కమిషనర్ రెడ్డి అండదండలతో, ఓ వియ్యంకుడైన బీసీ నేత బిజెపి అగ్రనేత మాజీ మంత్రి వారి అండదండలతో మరియు ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యదర్శి రెడ్డి అండదండలతో, స్త్రీ నిధిలో టీకాన వేసుకుని అనేకమంది ఉద్యోగులను వేదించి తొలగించి, నేనే రాజు నేనే మంత్రి గా కొనసాగుతున్న విద్యాసాగర్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి, వారి ఆస్తులపై సిబిసిఐడి దాడులు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఈ అధికారిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యాసాగర్ రెడ్డి వేధింపులతో రాజీనామా చేసిన 25 మందికి పైగా, ఎస్సీలు 100 మందికి పైగా, బీసీలు 200 మందికి పైగా ఇంతమంది బహుజనుల కుటుంబాలను బజారున పడేసి, అగ్రవర్ణాలకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులైన వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, బి విద్యాసాగర్ రెడ్డి, రాజారావు, రవికుమార్, లను పెన్షన్ తో పాటు లక్షల్లో వేతనాలు ఇస్తూ శ్రీనిధి సంస్థను రిటైర్డ్ రెడ్డి మరియు రావు, రీ హ్యాబిలిటేషన్ (RR RR) సెంటర్ గా మార్చిన తీరు పట్ల ప్రభుత్వం దృష్టి ప్రత్యేకకపోవడం చాలా శోచనీయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు బహుజన ఉద్యోగాలు కోల్పోయిన నిరుద్యోగ బహుజనుల వైపు వుంటారా ? అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగుల వైపు ఉంటారా అనేది తేల్చుకోవాలి అని ఎల్ హెచ్ పి ఎస్ విన్నపం చేస్తుంది. వీరి వెనుకాల వున్న మాజీ అగ్ర నేతల హస్తం బయటపెట్టి సమగ్ర విచారణ జరిపించాలి అని కోరుతున్నాము. తక్షణమే స్త్రీ నిధి బాధ్యతలను ఒక ఐఎఎస్ అయిన సెర్ప్ సీఈఓ కి బాధ్యతలు అప్పగించి స్త్రీనిధి సంస్థను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. లేనియెడల దశల వారీగా అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమాలను ఉధృతం చేస్తామని, అవసరమైతే స్త్రీ నిధి స్టేట్ ఆఫీసు ముందు ముట్టడి చేస్తామని హెచ్చరించారు.



# కేరళలో 14 ఏళ్ల బాలుడికి నిఫా వైరస్ నిర్ధారణ

- పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీలో శాంపుల్స్ పరీక్షించగా పాజిటివ్
- వైద్య శాఖ మంత్రి వీణా జార్జ్ ప్రకటన
- వైరస్ కేంద్రమైన పండిక్కాడ్‌తో పాటు చుట్టుపక్కల ప్రజలకు అప్రమత్తత ప్రకటన

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
దేశంలో మరోసారి నిఫా వైరస్ కలకలం రేగింది. కేరళలోని మలప్పురం జిల్లాకు చెందిన ఓ 14 ఏళ్ల బాలుడికి నిఫా వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని కేరళ వైద్య శాఖ మంత్రి వీణా జార్జ్ ప్రకటించారు. బాలుడి శాంపుల్స్‌ను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీలో (ఎన్ఐవీ) పరీక్షించామని వెల్లడించారు.బాలుడు ప్రస్తుతం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వివరించారు. పర్యవేక్షణతో కూడిన చికిత్స కోసం అతడిని కోజికోడ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి తరలిస్తామని ఆమె వివరించారు. బాలుడిని కాంటాక్ట్ అయిన వారిని గుర్తించే ప్రక్రియ ప్రారంభమైందని, వైరస్ సోకే ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను ఇప్పటికే వేరు చేశామని, వారి నమూనాలను సైతం పరీక్షల కోసం పంపామని వీణా జార్జ్ మీడియాకు వివరించారు. చికిత్స పొందుతున్న బాలువు ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉన్నాడని ఆమె చెప్పారు.నిఫా వైరస్ కేంద్రం పండిక్కాడ్ అని, ఇప్పటికే ముందుజాగ్రత్త చర్యలు ప్రారంభించామని పేర్కొన్నారు. వైరస్ కేంద్రం పండిక్కాడ్‌తో పాటు సమీపంలోని ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ముసుగులు ధరించాలని, ఆసుపత్రులలో పేషెంట్లను సందర్శించడం మానుకోవాలని సూచనలు చేసినట్టు మంత్రి తెలిపారు. కాగా గతంలోనూ నాలుగు సార్లు కేరళ రాష్ట్రాన్ని నిఫా వైరస్ వణికించింది. 2018, 2021, 2023లలో కోజికోడ్ జిల్లాలో, 2019లో ఎర్నాకులం జిల్లాలో నిఫా కేసులు నిర్ధారణ అయ్యాయి. కోజికోడ్, వయనాడ్, ఇడుక్కి, మలప్పురం, ఎర్నాకులం జిల్లాల్లోని గబ్బిలాలలో నిఫా వైరస్ యాంటీబాడీల ఉనికిని గుర్తించారు. కాగా నిఫా వైరస్ కరోనా కంటే ప్రమాదకరమైనదని నిపుణులు చెబుతున్నారు. గబ్బిలాల ద్వారా ఈ వైరస్ మనుషులకు సోకుతుంది.



# రహదారులే.. రాబడికి రాజమార్గాలు

## హైవేల వెంబడి ఓపెన్ ప్లాట్లకు డిమాండ్

### బెంగుళూరు, నాందేడ్ హైవేల వైపు ఓపెన్ ప్లాట్లకు ఆదరణ

### తక్కువ పెట్టుబడి, అధిక రాబడిని పొందేందుకు అవకాశం

### రియల్ రంగంలో రాణిస్తూనే.. సామాజిక సేవల్లో ఎస్ఆర్ఆర్ చేయూత

### ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ ఫ్రా ఎండీ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

" ఓపెన్ ప్లాట్లు అంటేనే భవిష్యత్తుకు భరోసానిచ్చే పెట్టుబడి మార్గాలు. ఒకసారి కొనుగోలు చేయడమే ఆలస్యం. వాటికదే రాబడిని పొందేందుకు రహదారులుగా మారుతాయి. అలాంటి ఎంతో సౌలభ్యం ఉండే ప్లాట్లను కొనుగోలు చేయాలంటే నమ్మకమైన, విశ్వసనీయత కలిగిన డెవలపర్లు రూపొందించే వెంచర్లతోనే సాధ్యం అవుతుంది. అందుకే కొనుగోలుదారుడికి భరోసానిచ్చేలా, పెట్టుబడితో రాబడి పొందే ప్రాంతాలను ఎంపిక చేసుకుని, అన్ని అనుమతులతో ఓపెన్ ప్లాట్లను మార్కెట్లోకి తీసుకువస్తామని ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఓపెన్ ప్లాట్ల మార్కెట్ స్థితిగతులపై **విశాలభారతి**తో ప్రత్యేకంగా చర్చించారు.

**విశాలభారతి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరం వెంబడి వెళ్లే జాతీయ రహదారులు రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయని తెలిపారు. బెంగుళూరు హైవే, కొత్తగా అందుబాటులోకి వచ్చిన నాందేడ్ జాతీయ రహదారి ఓపెన్ ప్లాట్ల మార్కెట్లకు కీలకంగా తయారైందనీ తెలిపారు. హైదరాబాద్ నగరానికి మరో వజ్రహారం లాంటి రీజనల్ రింగు రోడ్డు ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగాన్ని పరుగులు పెట్టించేలా అందుబాటులోకి రానుందన్నారు. ఇవన్నీ కూడా హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగం సహజసిద్ధంగా అభివృద్ధి చెందేందుకు అనువైన మౌలిక వసతులేనన్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారుల వెంబడి విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు సరికొత్త డిమాండ్‌ను తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్ నగరానికి అవుటర్ రింగు రోడ్డును ఆనుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరిగితే... ఇప్పుడు జాతీయ రహదారులు, రీజనల్ రింగు రోడ్లకు సమీపంలో ఉండే ప్రాంతాలన్నీ కూడా రియాలిటీ రంగానికి ప్రధాన కేంద్రాలు ఎదుగుతున్నాయి.

**రహదారులే... రాబడికి రాజమార్గాలు.**

ఓపెన్ ప్లాట్లు అంటేనే భవిష్యత్తుకు భరోసానిచ్చే పెట్టుబడి సాధనం. అందుకే ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేస్తున్నా వారిలో మెజార్టీ జనాలు రాబడిని ఆశించే ఇన్వెస్ట్ చేస్తారు. కానీ కొనుగోలు చేసిన వెంటనే ఇంటిని నిర్మించుకుని నివాసం ఉండేవారి సంఖ్య చాలా తక్కువ ఉంటుంది. అందుకే ఓపెన్ ప్లాట్లలను వేగంగా విక్రయించడంలో రవాణా, రహదారులు అనేవి ప్రధాన అంశాలు కాబట్టి... ఈ అంశాలను తొలి ప్రాధాన్యతనిస్తూ ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ ఫ్రా ప్రాజెక్టులను చేపడుతుంది. మంచి రవాణా సదుపాయాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉండదంటే డైరెక్టుగా సహజంగానే క్రయవిక్రయాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఇక ఈ తరహా మౌలిక వసతులను పరిగణనలోకి తీసుకుని నిర్మించే వెంచర్లకు డిమాండ్‌తోపాటు, రీసేల్ వాల్యూ కూడా వేగంగా పెరుగుతుందన్నారు. దీంతో కొనుగోలుదారులకు ఆనతికాలంలోనే మంచి రిటర్న్స్ పొందే వీలు ఉంటుందని వివరించారు. అందుకే ట్రిపులార్, నాందేడ్ హైవేను లక్ష్యంగా చేసుకుని ట్రిపులార్ 9 ప్రాజెక్టును జాతీయ రహదారికి కూతవేటు దూరంలో భారీ వెంచర్‌ను డెవలప్ చేశాం. అదేవిధంగా బెంగుళూరు హైవే వెంబడి కూడా ఇదే తరహాలో షాద్ నగర్‌కు సమీపంలో ఎస్ఆర్ఆర్ ప్యారడైజ్ కౌంటీ విల్లా ప్లాట్లను డెవలప్ చేశాం. రోడ్డు కనెక్టవిటీ, రహదారులను పరిగణనలోకి తీసుకునే వెంచర్లను డెవలప్ చేస్తామన్నారు.

**అదే ఎస్ఆర్ఆర్ బిజినెస్ సీక్రెట్...**

విశాలమైన రోడ్డు మార్గాలు, మెరుగైన మౌలిక వసతులతోపాటు, చుట్టూ పరిసరాలు కమర్షియల్, రెసిడెన్షియల్ యాక్టివిటీకి ఆస్కారం ఉండే ప్రాంతాలను ఎంపిక చేసుకుని వెంచర్లను డెవలప్ చేయడమనేది ఎస్ఆర్ఆర్ బిజినెస్ సీక్రెట్. స్థానికంగా అభివృద్ధికి ఆస్కారం ఉండే ప్రాంతాలను ఎంపిక చేసుకోవడం వలన తమ వెంచర్ల ప్రారంభించిన ఆనతి కాలంలోనే కొనుగోలుదారులు మంచి రిటర్న్స్ పొందే వీలు ఉంటుంది. అందుకే వెంచర్‌కు అనువైన ప్రాంతం ఉన్నప్పుడే ప్రాజెక్టు పనులు మొదలుపెట్టడం ఆనవాయితీగా మారిపోయింది.

**సామాజికసేవలో ఎస్ఆర్ఆర్ ఆపన్నహస్తం...**

తెలుగు రాష్ట్రాల్లోనే విశ్వసనీయమైన రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా ఎదిగిన ఎస్ఆర్ఆర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతూనే... సామాజిక సేవల్లోనూ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముందు వరుసలో ఉంటారు. సాటి మనిషి కష్టాలకు చలించిపోయి, తోచిన సాయంతో అండగా నిలవడంలో ఆయనకు ఆయనే స్ఫూర్తి. ఓవైపు ఎకరాల విస్తీర్ణం కొద్ది ఓపెన్ ప్లాట్లను డెవలప్ చేస్తూనే, వెంచర్లకు సమీపంలో దేవాలయాలు, పాఠశాలను అభివృద్ధిలో కీలకమైనపాత్రను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా చేపడతారు. స్థానికంగా అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిలో అండగా ఉంటారు. ఇప్పటివరకు 15కు పైగా దేవాలయాలను అభివృద్ధి చేసిన ఆయన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాలు, గ్రామాల్లో వీధి దీపాలు, రవాణాకు అవసరమైన సీసీ రోడ్లను నిర్మించి సామాజిక స్పృహతో సాయం అందిస్తుంటారు. హైదరాబాద్ నగరంలో స్థిరపడినా... సొంత ఊరంటే ఆయనకు ఎంతో ప్రేమ. ఉన్న ఊరు... కన్న తల్లిలాంటిదిలా భావించి ఇటీవలే ఓ విలాసవంతమైన ఇంటిని స్వస్థలమైన మైలారం గ్రామంలో నిర్మించుకుని పుట్టిన ఊరిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పరిసర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లను అందించి తన సొంత గడ్డపై అభిమానాన్ని చాటుకున్నారు. అడిగిన వెంటనే సాయం అందించడంలో ఎస్ఆర్ఆర్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ కటారి రమేష్ ఎప్పుడూ ముందుంటారు. అలా వీరి సాయం పొందుతున్న వాటిలో మలక్ పేట్‌లోని ఫిన్ డెఫ్ హోం ఒకటి. దాదాపు 100కు పైగా చెవిటీ, మూగ చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తున్న ఈ హోంకు అవసరమైన సాయం అందిస్తూ చేయూతనిస్తున్నారు. పిల్లలకు అవసరమైన బ్లాంకెట్లు, యూనిఫాంలతోపాటు, ఎండ వేడిమి తాకకుండా ఉండేలా హోంలో రేకుల షెడ్డు నిర్మాణం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేశారు. ఫిన్ డెఫ్ హోంకు అవసరమైన పక్కా భవన నిర్మాణంలోనూ రూ. 5లక్షల వరకు సాయం అందించడానికి ఆపన్నహస్తం అందించారు. అలాగే అమ్మ ఫౌండేషన్‌కు తమ వంతు సాయాన్ని అందించి తమలాగే మరికొంత మంది ముందుకు వస్తే... ఎలాంటి తోడులేని వారు, బధిరులు, అభాగ్యులు కూడా ధీమాగా జీవించే అవకాశం ఉంటుందని శ్రీనివాస్ రెడ్డి చెబుతారు. అందుకే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా తమ వంతు సాయం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో ముందు ఉంటారు. పుల్వామా ఘటనలో ఆశువులు బాసిన వీర జవాన్ల కుటుంబాలకు తన వంతూ సాయంతో ఒక్కో కుటుంబారానికి రూ. 45 వేలతోపాటు, వారి సంక్షేమానికి సంస్థ సభ్యులతో కలిసి రూ. 2.5లక్షల విరాళాలను అందజేశారు. కరోనా సమయంలోనూ రెండున్నర నెలల పాటు రోడ్లపై ఉండేవారికి నిత్యాన్నదానం చేశారు. లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఎంతోమంది కుటుంబాలకు నెలవారీ సరుకులను అందిస్తూ దాతృత్వం చాటుకున్నారు. దేవాలయాల్లో అన్నదానాలు, గ్రామాల్లో మెడికల్ హెల్త్ క్యాంపులను నిర్వహిస్తుంటారు.



### సామాజిక సేవలో స్ఫూర్తిగా...

అభాగ్యులైన ఎంతోమంది బధిరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేయూతనిస్తున్నారు. ఇప్పటికే ఫిన్ డెఫ్, అమ్మ ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలను ఆర్థికంగా ఆదుకుంటున్నారు. తాజాగా అనారోగ్య, పుట్టుకతో నడవలేని వారికి ఎలక్ట్రిక్ వాహనాలను పంపిణీ చేస్తూ బధిరులకు అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో రాయపర్తి మండల పరిధిలో ఉన్న 20 మందికిపైగా జూన్24న ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. జులై 10న స్థానిక ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని, నియోజకవర్గ ఇంఛార్జ్ ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మరోసారి బ్యాటరీ ట్రై సైకిళ్లను అందించారు. సామాజిక సేవకులకు ఆదర్శవంతులుగా, 18ఏళ్లుగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాజకీయాలకతీతంగా సేవలో ముందుంటూ ఆపన్నహస్తం అందిస్తున్నారు. తనలాగే సామాజిక సేవల్లో ముందు ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే అంకితభావంతో రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆ కుటుంబానికి మద్దతు తెలిపారు. హనుమండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి కుటుంబం నుంచి గత అసెంబ్లీ ఎన్నికల్లో నిలిచిన యశస్విని-ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం స్వచ్ఛందంగా ప్రచారం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ రాజకీయాల్లో క్రియాశీలకపాత్రను పోషించారు. దీంతోపాటు హైదరాబాద్‌లో స్థిరపడిన ఎంతో మంది పాలకుర్తి నియోజకవర్గ ప్రజలను ఓటు వేసేలా ప్రోత్సహించి ఆమె గెలుపును మరింత సులభతరం చేశారు. ఓవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారిగా హైదరాబాద్ కేంద్రంగా రాణిస్తున్నారు. మరోవైపు తోచిన సాయం అందిస్తూ సామాజిక సేవలో ఘనపాటిగా... ఈ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నిలుస్తున్నారు.

### హైదరాబాద్‌లో ధరలు తక్కువే..

దేశంలో ఉన్న ఇతర మెట్రో నగరాల కంటే హైదరాబాద్‌లో భూములు తక్కువ ధరలోనే ఉన్నాయి. ఇదే తీరుగా ట్రెండ్ కొనసాగిన హైదరాబాద్‌కు ఉన్న భూముల లభ్యత పుష్కళంగా ఉండటంతో ధరలు కొనుగోలుదారులకు అందుబాటులోనే ఉంటాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ కేంద్రంగా ఇప్పుడు ధరలు కూడా సాధారణ, మధ్య తరహా ఆదాయం పొందుతున్న వారు ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేసే వీలు ఉంది. ప్రస్తుతం ఉన్న ధరలు పెరుగుతున్న... దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోల్చితే తక్కువగా ఉండటంతో హైదరాబాద్ సమీపంలో ఉండే ఓపెన్ ప్లాట్లపై పెట్టుబడి భవిష్యత్తులో మంచి ఆదాయాన్ని పొందేందుకు వీలు ఉంటుంది.

### రియల్ గ్రోత్‌కు సీఎం రేవంత్ బూస్టప్...

సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగమే శివారు ప్రాంతాలకు మెట్రో విస్తరణ, ట్రిపులార్ రూపకల్పన, హైవేల వెంబడి పారిశ్రామిక జోన్ల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటు ఉండటంతో... స్థానికంగా కమర్షియల్ యాక్టివిటీ పెరిగి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. దీంతో సమీప ప్రాంతాలన్నీ క్రమంగా రెసిడెన్షియల్, కమర్షియల్ కార్యాకలాపాలకు అనుకూలంగా అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను అమలు చేయడం అభినందనీయం. ఇక శివారు ప్రాంతాలను దాటి మెట్రో విస్తరణ చేయాలని భావించడం కూడా రియల్ ఎస్టేట్ రంగానికి మరింత బూస్టప్‌ను ఇస్తోందన్నారు. గతంలోనే ప్రతిపాదించిన షాద్ నగర్ వరకు మెట్రో విస్తరణ, ఇటూ విజయవాడ హైవే, వరంగల్ హైవేతోపాటు సంగారెడ్డి వరకు మెట్రో విస్తరించాలనే ప్రతిపాదనలన్నీ కూడా పరోక్షంగా రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభావితం చేసేవి. రియల్ ఎస్టేట్ రంగంపై సమగ్రమైన అవగాహన కలిగిన సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రియాలిటీ బెంచ్ మార్క్ దిశగా సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. శాటిలైట్ టౌన్ షిప్, నగరానికి నలువైపులా ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుతో వెస్ట్ సిటీ తరహాలో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు. ఇప్పటికే సిటీలో భారీగా పెరిగిన భూములు, నిర్మాణ ధరల దృష్ట్యా సామాన్యుడి సొంతింటి నిర్మాణం అత్యంత భారంగా మారుతున్న క్రమంలో... శివారు ప్రాంతాలన్నీ, ముఖ్యంగా కొత్తగా ప్రతిపాదించిన ట్రిపులార్, ఓఆర్ఆర్ మధ్య ఉండే ప్రాంతాలన్నీ రియల్ ఎస్టేట్ రంగానికి ప్రధాన కేంద్రాలుగా మారనున్నాయని స్పష్టం చేశారు.




















విశాల భారతి Real Talk
రియల్ టాక్
REAL TALK
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily




# మన దగ్గరే ఫాస్ట్‌గా నిర్మాణం

## ప్రాజెక్టుల నిర్మాణంలో దక్షిణాది నగరాల దూకుడు

## ఉత్తర రాష్ట్రాల్లో సుదీర్ఘకాలం సాగుతున్న నిర్మాణపనులు

రియల్ ఎస్టేట్ రంగంలో దక్షిణాది నగరాలు ప్రధాన కేంద్రాలుగా మారుతున్నాయి. ఉత్తర భారతంలోని నగరాలతో పోల్చితే... సౌత్ సిటీల్లోనే రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టుల ధరలు అందుబాటులో ఉండగా..తాజాగా వేగంగా నిర్మాణం పూర్తయ్యేది కూడా ఇక్కడేనని తేలింది. ఒక్కసారి ప్రాజెక్టు మొదలుపెట్టారంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినియోగదారులకు అతి త్వరగా ప్రాజెక్టులను హ్యాండోవర్ చేసేంత వరకు నిర్మాణ పనులు సాగుతున్నట్లుగా వెల్లడైంది. దేశంలోని ప్రధాన నగరాల్లో నిర్మాణ సమయంపై జరిగిన విశ్లేషించిన రియల్ కన్సల్టింగ్ సంస్థలు... దక్షిణాదిలో ఉండే బెంగుళూరు, చెన్నయ్, హైదరాబాద్ నగరాల్లోనే వేగంగా ప్రాజెక్టులు పూర్తి అవుతున్నాయని తేల్చింది. ఇక ప్రాజెక్టులను పూర్తి చేయడానికి పట్టే సమయం కూడా భారీగా తగ్గుతుందని వెల్లడించింది.



**విశాలభారతి, హైదరాబాద్ :**

దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, గుర్గావ్, కోల్‌కతా, ముంబై, హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూర్ నగరాలే కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగం విస్తరించి ఉంది. వాణిజ్య, వ్యాపార రంగాల్లో వైవిధ్యమైన వనరులను కలిగి ఉన్న ఆయా నగరాలు ఎప్పటికీ స్థిరాస్తి రంగానికి అనుకూలమైనవే. స్థిరాస్తి రంగంలో చోటుచేసుకుంటున్న పరిమాణాలను కూడా ఈ ఏడు ప్రధాన నగరాలను ప్రామాణికంగా చేసుకునే దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్‌పై ఓ అంచనాకు వస్తుంటారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ నగరాల్లో ఉండే రియల్ ఎస్టేట్ రంగంలోని తీరు తెన్నూలు, వినూత్న పోకడలు, వైవిధ్యమైన నిర్మాణ శైలి, కొనుగోలుదారుల అభిరుచులు, కొనుగోలు సామర్థ్యం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నిర్మాణ రంగం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని నిపుణులు విశ్లేషిస్తుండగా... తాజాగా ప్రధాన మెట్రో నగరాల్లో నిర్మాణ సమయం ఏ విధంగా ఉందనే విషయాన్ని తేల్చుతూ అధ్యయన ఫలితాలను వెల్లడించారు.

దేశ నలుమూలలలో ఉన్న నగరాల రియల్ ఎస్టేట్ నిర్మాణ సమయాన్ని అంచనా వేయగా... 2019 నుంచి ఇప్పటివరకు దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ప్రాజెక్టులను తక్కువ సమయంలోనే నిర్మిస్తున్నారని, ఉత్తర, పశ్చిమ, తూర్పు భారతంలోని ముఖ్యమైన నగరాల కంటే ముందుగా ఉన్నామని వెల్లడైంది. మిగతా నగరాల కంటే 14 నెలల ముందుగానే దక్షిణాదిలో ఉన్న బెంగుళూరు, హైదరాబాద్, చెన్నయ్ నగరాల్లో నిర్మాణం పూర్తి అవుతుందని పేర్కొన్నాయి. 2019లో 6.1 సంవత్సరాల నుండి 2024లో తొలి అర్థవార్షికంలో నిర్మాణ సమయం 20% మేర తగ్గి 4.9 చేరింది. ఇందులో మిగత నగరాలతో పోల్చితే ప్రాజెక్టులు వేగంగా వినియోగదారుల చేతికి వస్తున్నాయి. మెరుగైన వాతావరణం, సమృద్ధిగా మానవ వనరులు వంటి అంశాలే ప్రధాన పాత్రను పోషించినట్లుగా చెబుతున్నారు. అత్యంత వేగంగా మారిపోతూ, పర్యావరణపరంగా ఎన్నో ప్రతికూలతలు ఉండే చెన్నయ్ నగరంలో నిర్మాణ సమయం అత్యధికంగా 36శాతం మేర తగ్గినట్లుగా అధ్యయనంలో తేలింది. నిత్యం వానలు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల్లోనూ ప్రాజెక్టు నిర్మాణం వేగంగా పూర్తి అవుతున్నట్లుగా గుర్తించారు. దశాబ్ధ కాలంలో అంటే 2014 నుంచి 2024 మొదటి అర్థవార్షికం మధ్య ప్రారంభించిన, పూర్తి చేసిన అన్ని పెద్ద ప్రాజెక్ట్‌ల సగటు సమయం మూడున్నర ఏళ్లే ఉండగా.. హైదరాబాద్లో 4.2ఏళ్లు, బెంగళూరులో 4.8ఏళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు సమయం పట్టినట్లుగా అనరాక్ సంస్థ పేర్కొంది. ఇక బడ్జెట్, మిడ్ సెగ్మెంట్ గృహాలపై ఆసక్తి కలిగిన ప్రవాసీయులు ముందుగా బెంగుళూరు నగరానికి ప్రాధాన్యతనిచ్చారని, ఆ తర్వాత దక్షిణాది రాష్ట్రాల వైపు మొగ్గుచూపుతున్నట్లుగా పేర్కొంది.

### ఇక్కడన్నీ జాయింట్ వెంచర్లే...

దక్షిణాది నగరాల్లో ప్రాజెక్టులన్నీ జాయింట్ తరహాలోనే నిర్మిస్తుండగా... ఇక్కడ బిల్డర్లతోపాటు భూయజమానులకు కూడా వాటా కలిగి ఉంటారని వెల్లడించింది. అదే ఎన్సీఆర్, ముంబై మెట్రో రీజియన్ ప రాంతాల్లో పెద్ద ప్రాజెక్ట్‌ల కోసం డెవలపర్లు భూమిని పూర్తిగా కొనుగోలు చేయడం ద్వారా ఆర్థికంగా కొంత భారం పడటంతోనే నిర్మాణ విషయంలో కొంత జాప్యం జరుగుతుందని తేల్చారు. జాయింట్ వెంచర్ విధానంలో భూ యజమాని, బిల్డర్లపై పూర్తి ఆర్థిక భారాన్ని మోయాల్సిన అవసరం లేకపోవడంతోనే ప్రాజెక్టుల నిర్మాణం వేగంగా చేసేందు సరిపడి ఆర్థిక వనరులు ఉంటాయని గుర్తించారు. గత దశాబ్ధ కాలంగా కొనుగోలుదారులు ప్రాజెక్టు వెయిటింగ్ క్రమంగా తగ్గుతూ వస్తుందని దీనికి అనేక కారణాలు ఉన్నాయని తేలింది. ఇందులో ప్రధానంగా రేరా, నిర్మాణ రంగంలో ఆధునాతన సాంకేతిక వినియోగం, బడా బిల్డర్ల ప్రభావం కూడా నిర్మాణ సమయం తగ్గడాన్ని ప్రభావితం చేస్తుందని తేల్చారు. టాప్ 7 నగరాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు 2010-2019 కాలంలో 6.1 సంవత్సరాల నుండి 4.9 సంవత్సరాలకు తగ్గినట్లుగా నివేదికలో అనరాక్ పేర్కొంది.

### ప్రభావితం అవుతున్న నిర్మాణ సమయం..

2014 నుంచి 2024 తొలి అర్థవార్షికం వరకు టాప్ 7 నగరాల్లో 500కు పైగా యూనిట్లు కలిగిన ప్రాజెక్టుల సమయం క్రమంగా తగ్గుతూ వస్తుందని, సగటున 4.9 సంవత్సరాలలో పూర్తి అవుతుందని అనరాక్ తాజాగా వెల్లడించింది. గత దశాబ్ధంలో 6.1 సంవత్సరాలుగా ఉందని పేర్కొంది. రెగ్యులేటరీ అధికారులు ప్రాజెక్టుల జాప్యంపై చర్యలు తీసుకోవడంతోనే ప్రాజెక్టు నిర్మాణం వేగంగా జరుగుతుందని అనరాక్ గ్రూప్ ఛైర్మన్ అనూజ్ పూరి అన్నారు. విపరీతమైన వాతావరణ ప్రతికూలతలు, కాలుష్య తీవ్రత పెరిగిన ప్రతిసారి నిర్మాణ రంగంపై ఆంక్షల కారణంగా నిర్మాణ సమయం ప్రభావితం అవుతుందని, చాలామంది డెవలపర్లు తమ ప్రాజెక్టులను క్రమంగా తగ్గించుకుంటున్నారని, ఆర్థికంగా బలంగా ఉన్నవారే ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నట్లుగా వివరించారు. 7 ప్రధాన నగరాల్లో 20102019, 2014 2024 మధ్య 500 కంటే తక్కువ యూనిట్లు, 500 కంటే ఎక్కువ యూనిట్ల ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు పట్టిన సమయాన్ని ఈ అధ్యయనం ద్వారా తెలుసుకున్నారు.

### సౌత్ సిటీల్లో వేగంగా నిర్మాణం...

పలు నగరాల్లో చిన్న, భారీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్‌లను పూర్తి చేసేందుకు పట్టిన సగటున పట్టిన సమయాన్ని ప్రామాణికంగా తీసుకుని విశ్లేషించారు. ఇందులో 500 యూనిట్ల కంటే తక్కువ ఉండే చిన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడానికి తీసుకున్న సగటు సమయం 4 సంవత్సరాలు పడితే, అదే 500 యూనిట్ల కంటే ఎక్కువ ఉన్న భారీ ప్రాజెక్టులకు 4.9 సంవత్సరాల్లో నిర్మాణం పూర్తైంది. చెన్నై, హైదరాబాద్‌లలో చిన్న ప్రాజెక్టులకు సగటు పూర్తి సమయం వరుసగా 3ఏళ్లు, 3.1 ఏళ్లుగా ఉంటే, అదే పెద్ద ప్రాజెక్టులను చెన్నయ్‌లో 3.6, హైదరాబాద్‌లో 4.2 ఏళ్లలో, బెంగళూరులో చిన్న ప్రాజెక్టులకు 3.5 ఏళ్లు, పెద్ద ప్రాజెక్టులకు 4.8 ఏళ్లులో బిల్డర్లు నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారని పేర్కొంది. కోల్‌కతాలో చిన్నా, పెద్ద ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సగటున 5.7 సంవత్సరాలు, ముంబై రీజయన్‌లో చిన్న ప్రాజెక్టులకు సగటున 4.7 సంవత్సరాలు, అదే పెద్ద ప్రాజెక్ట్‌లకు దాదాపు 5.2 సంవత్సరాలు పడుతుంది. పూణేలో చిన్న ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సగటున 4.3 సంవత్సరాలు అదే భారీ ప్రాజెక్టులను 5.4 సంవత్సరాల్లో నిర్మాణం పూర్తవుతుంది. ఎన్‌సీఆర్‌లో చిన్న ప్రాజెక్టులలో కొనుగోలు చేసిన వారిలో సగటున 4.7 సంవత్సరాలు ఎదురు చూస్తే, అదే భారీ ప్రాజెక్టుల్లో కొన్నవారు 5.4 ఏళ్లు వెయిటింగ్ పీరియడ్‌గా ఉంది.

# గ్రామపంచాయతీ కార్మికులకు

# కనీస వేతనాలు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలు ఉన్నవి. వీటిల్లో 36,500 మంది పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చేయడం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు , డంపింగ్ యార్డు , హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాల నిర్వాహణ తదితర పనుల్లో నిరంతరం శ్రమించడం, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటం, వ్యర్థాలను తొలగించడం,కుళ్ళిన జంతువుల కళేబరాలను తీసివేయడం, ప్రజలు అనారోగ్యాలకి గురికాకుండా, అంటువ్యాధులు సోకకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచటం,ప్రజలకు సేవలు అందజేయడం, వారి పై అధికారులు చెప్పిన పనులు చేయడం గ్రామపంచాయతీ కార్మికుల బాధ్యత. ఈ విధులు నిర్వర్తించడానికి కారో బార్లు, వాటర్ మెన్ లు, స్ట్రీట్ లైట్ ఆపరేటర్లు, స్వీపర్లు, అటెండర్లు, డ్రైనేజీ క్లీనింగ్ వర్కర్లు, బిల్ కలెక్టర్లుగా సఫాయి లుగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. దీనిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు 80% పైగా అట్టడుగు వర్గాల వారే అధికంగా పనిచేస్తున్నారు. ఒక ఇంట్లో చెత్తను ఒకరోజు తీసివేయకపోతే కుళ్ళి కంపు కొట్టి వాసన వస్తుంది. మురుగును చూస్తేనే చీదరించుకుంటాం. అలాంటిది గ్రామాలలో చెత్త,చెదారంను, వ్యర్థాలను తొలగించే వాళ్ళ ఆరోగ్య పరిస్థితి ఏమిటి? ఈ ఆధునిక సమాజంలో మనుషులే మురుగు కాలువలు శుభ్రం చేయడం అనేది ఈ సమాజానికి తలవంపే. ఈ అమానవీయత పనికి అవమానాలు తప్ప గౌరవం లభించడం లేదు. చిన్న చూపుకు గురవుతున్నారు. కనీసం మనుషులుగా కూడా గుర్తించడం లేదు. ఇలాంటి ధోరణులను ప్రభుత్వాలు,అధికారులు నివారించాలి. ఇటువంటి హీనమైన పనులు చేస్తున్న ఈ ఉద్యోగ సిబ్బందికి కనీస వేతనాలను పెరిగిన ధరలకు అనుగుణంగా 27 వేల రూపాయలకు పెంచి ఇవ్వాల్సిన అవసరం, బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నది.



### గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనాలు ఉండవా ?

గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు 8500 జీతాలు చెల్లించారు.ఏ ప్రాతిపదికన వీళ్లను గుర్తించి ఆ వేతనాలు చెల్లిస్తున్నారో అర్థం కావడం లేదు. ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాలను సవరించి పెంచాలి.కానీ పట్టించుకున్న నాథుడే లేడు. వివిధ కేటగిరీల వారీగా వేతనాలు అమలు చేయకుండా గంపగుత్తగా అందరికీ ఒకే వేతనాన్ని వర్తింపజేశారు. 2021 లో ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న వారికి 30% పిఆర్సి పెంచారు. కానీ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న వారికి పెంచలేదు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ కి జీవో నెంబర్ 60 ను విడుదల చేసి కేటగిరీల వారీగా స్కిల్డ్, సెమిస్కిల్డ్, అన్ స్కిల్డ్ వేతనాలను 15,600, 19,600, 22,750 నిర్ణయించారు. కానీ వీటిని కూడా వారికి వర్తింప చేయలేదు.దీంతో చాలీచాలని వేతనాలతో ఈ కార్మికులు కాలం వెల్లదిస్తున్నారు. ఇంకెంతకాలం వెట్టి చాకిరి చేయాలి. శ్రమకు తగిన వేతనం పొందడం కార్మికుడు హక్కు. కావున ఇందిరమ్మ రాజ్యంలోనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు గౌరవ వేతనాలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని ఐ ఎఫ్ టి యు డిమాండ్ చేస్తుంది.

### ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాలి

గ్రామపంచాయతీలో కార్మికులపై పనిభారం, పని ఒత్తిడి, అధికారుల, సర్పంచుల బెదిరింపులు, ఉద్యోగాల నుండి తొలగింపులు రోజురోజుకు పెరుగుతున్నవి. పారిశుద్ధ్య పనుల వలన ఈ కార్మికులకు జబ్బులు తప్పవు. రెక్కాడితే కానీ డొక్కాడని బతుకులు వీళ్ళవి .అనారోగ్యం వల్ల లేదా ప్రమాదం వల్ల పనిచేయలేని స్థితి వస్తే ఇల్లు గడవడం కష్టంగా ఉంటుంది. అందుకే వీరికి ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు మరీ ముఖ్యంగా ఉద్యోగ భద్రత కల్పించాలి. వయసు మళ్లిన తర్వాత వృద్ధాప్యంలో విధులు నిర్వహించ లేరు.ఉద్యోగ విరమణ చేయక తప్పదు. కావున జీవితకాలమంతా గ్రామపంచాయతీలో సేవలు చేసి ముసలితనంలో వాళ్లు బ్రతకడం ఎలా ? వీరికి గ్రాట్యూటి ఇవ్వాల్సిన అవసరం ఉంది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉంటే కార్మికుల జీవన పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంది.

### సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి

ఏండ్ల నుంచి ఎట్టి చాకిరీ చేస్తున్నామని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టుని ఆశ్రయిస్తే 2016 అక్టోబర్ 26 తేదీనసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం, గత కెసిఆర్ ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో సఫాయి కార్మికులపై కపట ప్రేమతో నమ్మించిన ముంచారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడలు తెచ్చికార్మికులను మరమనుషులుగా భావించి 12 గంటల పని విధానం తీసుకురావడం అత్యంత దుర్మార్గం. దేశ సరిహద్దులో సిపాయిలు, గ్రామాల్లో సఫాయిలు ప్రజల కోసం దేశం కోసం పనిచేస్తున్నారని వాస్తవాన్ని ప్రభుత్వాలు గమనించాలని సూచిస్తున్నాం.

### మల్టీపర్పస్ విధానం దేనికి ?

గ్రామ పంచాయతీలలో మల్టీ పర్పస్ విధానం కార్మికుల శ్రమను దోచుకోవడానికే.వివిధ కేటగిరీల పనిని అతి కొద్ది మందితో ఎక్కువ మంది చేసే పనిని చేయించుకోవడం శ్రమదోపిడికి నిదర్శనం. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా నిరంతరం మల్టీపర్పస్ పేరుతో పని చేయించుకోవడం అన్యాయం. మల్టీ పర్పస్ విధానం పేరుతో కార్మికులను బెదిరించడం, వేధించడం ప్రజా ప్రతినిధులు అధికారులు ఇది కెసిఆర్ సర్కార్ మూర్ఖత్వంతో తీసుకొచ్చింది. 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా 2024 లో పెరిగిన జనాభా ప్రకారం సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తున్నం.దీని ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. జీవో నెంబర్ 51 ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి. వివిధ కేటగిరీల వారీగా పాత విధానాన్ని కొనసాగిస్తూ అమలు చేయాలి.

వేతనాలు పెంచి ప్రతి నెల 5వ తారీఖునపు వారికి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. పంచాయతీ కార్మికులు నిరుపేదలు కనుక వారికి నిలువ నీడ కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతున్నాం. ప్రతినెల వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అప్పులు చేసి ఆ భారంతో కుటుంబాలను పోషించుకోవడం వడ్డీలు చెల్లించుకోవడం విధిగా మారింది. 5 లేదా 8 నెలల వరకు వేతనాలు చెల్లించకపోతే వీరి జీవనం ఎలా కొనసాగుతుంది ? రెగ్యులర్ ఉద్యోగస్తులకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తున్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీలో పనిచేస్తూ సేవల అందజేస్తున్న వీరికి ఎందుకు సకాలంలో వేతనాలు చెల్లించడం లేదు. పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది దీనిని గుర్తించాలి. క్రమం తప్పకుండా ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

**గంటా నాగయ్య**
ఐఎఫ్ టి యు
9493 484188



# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సీడ్ కార్పొరేషన్ చైర్మన్

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండలం పచ్చల నడుకుడా గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సీడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన భోజన వసతి పై కల్పించిన వసతుల గురించి ఆరా తీశారు. కొంతమంది విద్యార్థులు వండిన వంటలు బాగుండవని ఇంటి నుంచే వండిన వంటకాలలో శాఖలను తీసుకొచ్చుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సరైన భోజన వసతి కల్పించడం ప్రధానోపాధ్యాయిని బాధ్యత అని దీనిపై దృష్టి సారించి విద్యార్థులకు సరైన భోజన వసతి కల్పించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మెనూలో పొందుపరిచిన అన్ని అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారంలో ఎలాంటి అవకతవకలు జరగద్దని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అన్వేష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.





# నాణ్యమైన విద్యాబోధన అందించాలి

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి** విద్యార్థులకు మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సూర్యాపేట మండలం లోని మూసి ప్రాజెక్టు ను కలెక్టర్ సందర్శించి నీటి నిల్వలు, సామర్థతలను పరిశీలించారు. అదేవిదంగా గేట్ల పనితీరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పై ప్రాంతాలలో వరదలు పడుచున్నందున ఇరిగేషన్, రెవెన్యూ, పి.ఆర్. అలాగే పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు. తదుపరి టేకుమట్ల గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాల అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని అలాగే అధ్యాపకులు విదులపట్ల నిబద్ధతతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఇరిగేషన్ డి.ఈ వేణు గోపాల్, ఏ.ఈ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వేల్పూర్ లో అన్నదాన కార్యక్రమం

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండలంలోని జంబి హనుమాన్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం ప్రతి శనివారం దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎవరైనా దాతలు 2500 రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరిట ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ మాట-అంగన్వాడి బాట

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అక్షరాభ్యాసం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలకు కొత్త పాఠ్య ప్రణాళిక ద్వారా పిల్లలకు ఆటపాట కథ స్వేచ్ఛ ఆటల ద్వారా సులభతరం నుంచి కష్టతరం విద్య అంగన్వాడి కేంద్రం 2 నుంచి 5 సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధన పద్ధతి రూపొందించారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కొమ్ము మంగ, చింతల శ్రీలత, మేకపోతుల రేణుక, అంగన్వాడి ఆయాలు పిల్లలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.




# ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ తెలంగాణ అధ్యక్షులుగా బిషప్ దుర్గం

**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు, ఖాసీంపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ 17 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశం నందు ముఖ్య అతిధి గా ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ మెల్ బోర్న్ ఆస్ట్రేలియా,సంస్థ ఫౌండర్, చైర్మన్ సిస్టర్ ఆలీస్ మద్దినేని పాల్గొని ఆ సంస్థను ఇండియాలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ప్రకటించారు. అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పచెప్పిన అంతర్జాతీయ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, సామాజిక అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రసంగికులుగా పాస్టర్ సి. హెచ్. డేవిడ్ న్యూ కవనేంట్ చర్చ్ బాపట్ల, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్, బ్రదర్ ఇమ్మానియెల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్‌గా పురుషోత్తం



**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కన్వీనర్ గా బచ్చు పురుషోత్తంను నియమిస్తున్నట్టు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ తన పై నమ్మకంతో శ్రీ వాసవి సేవాసమితి ద్వారా సేవ చేసే అవకాశం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన శ్రీ వాసవి సేవా సమితి గౌరవ చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త టీజీ వెంకటేష్ ,శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి కి ధన్యవాదములు తెలిపారు. త్వరలో పూర్తి స్థాయి జిల్లా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భముగా పట్టణ ప్రముఖులతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళకూడదు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**సూర్యాపేట, విశాలభారతి** భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ మాట్లాడుతూ మన జిల్లాలో వర్షపాతం ఉన్నందువల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులు నిర్వహించే కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో పురాతన ఇళ్లను గుర్తించి ఇల్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రవాహాలు జరిగే చోట సిబ్బందిని పెట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాత పాఠశాలలు, శిధిలమైన భవనాలు గుర్తించి తాళం వేయాలని డీఈవో అశోక్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు గ్రామాలలో వేలాడుతున్న కరెంటు వైర్లను సరి చేయాలని అలాగే విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. ఏ యన్ యమ్ స్థాయి నుండి మెడికల్ ఆఫీసర్ వరకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368 కు కాల్ చేయాలని కలక్టర్ తెలిపారు.

# గ్రూప్ 2 వాయిదా పట్ల హర్షం



**కల్వకుర్తి విశాల భారతి** తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షలు వెనువెంటనే రావడంతో గ్రూ``గ్రూప్ టు వాయిదా పట్ల తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల సురేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్2 అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి ప్రిపరేషన్ కి వేసులుబాటుగా గడువు పొడిగించి నిరుద్యోగుల పక్షపాతిగా, వారి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శిగా పాలన కొనసాగిస్తూ గత ప్రభుత్వాలకు చెంపపెట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామనడం హర్షదాయకం అని అన్నారు. గత ప్రభుత్వాలు ఏ రోజు కూడా నిరుద్యోగుల గోడును వినిపించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు మొండి వైఖరిని ప్రదర్శించి గత ఎన్నికల్లో ఘోర పరాజయం పొందాయని అన్నారు.



# కుల గణన చేస్తే.. శాసించే స్థాయికి బీసీలు

- జాజుల శ్రీనివాస్ గౌడ్

**సూర్యాపేట, విశాలభారతి** దేశంలో బీసీ కుల గణన జరిగితే ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు వస్తారని అందుకే ప్రభుత్వాలు బీసీ కుల గణన చేయడం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న చేపట్టిన బీసీ కుల గణన సాధన యాత్ర ముగింపు సభను శనివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి పంక్షన్ హల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో కుక్కలకు, నక్కలకు లెక్కలున్నాయి కానీ జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు లెక్కలు లేవన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన మన వాటా రిజర్వేషన్లు మనకు దక్కాలంటే బీసీలంతా ఐక్యంగా ఒకటవ్వాలని పిలుపునిచ్చారు. దేశంలో కుల గణన చేపడితే 60శాతం పైగా ఉన్న బీసీలే ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు బీసీల లెక్కలు తేలిస్తే జనాభా దమాషా ప్రకారం మనకు రావాల్సిన 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని, బీసీల లెక్కలు తీయకుండా తొక్కి పడుతున్నారని అన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీసీ ప్రధాని బిసి కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా అగ్ర వర్ణాలకు రిజర్వేషన్లు పెట్టిన ఘనత నరేంద్రమోదీ కే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేసి బీసీలకు సామాజిక న్యాయం జరగేలా చూడాలని లేదంటే బిజెపి బీసీ వ్యతిరేక పార్టీగా నాటి మండల్ కమీషన్ నుంచి నేటి మోదీ ప్రభుత్వం వరకు చరిత్రలో మిగిలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ్మ, జిల్లా గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి

- తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత


**ధర్పల్లి, విశాల భారతి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని, అభయ హస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15, తేదీ 1922009 ముదిరాజ్ బిసిడి నుండి బిసిఏలోకి చేర్చాలి అని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎస్ ఎల్ సి 11/10/2022 ఈ సమస్యను రాష్ట్ర బీసీ కమిషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బీసీ కమిషన్ కు తగిన ఆదేశాలు జారీ చేయాలి అని దర్పల్లి మండల తహసీల్దార్ మాలతికి వినతి పత్రం అందజేశారు. దీని ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వరకు చేరాలని నిర్ణయించుకున్నారు. జీవో ఎంఎస్ నంబర్ 98, దివి 22 011964 రిక్రూట్మెంట్ జీవో ఎమ్మెస్ నంబర్ 74, జీవో ఎంఎస్ నెంబర్ 4, జీవో ఎంఎస్ నెంబర్ 6 జీవోల ప్రకారము మత్స్యశాఖ విభాగాలు.. చెరువులలో కుంటలలో సభ్యత్వాలు కల్పించాలి అని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి వంద కోట్లు నిధులు మంజూరు చేసి ,75% సబ్సిడీతో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు.



# ఐకాన్ పబ్లిక్ స్కూల్ పై విచారణ జరిపించాలి

- పి డి ఎస్ యు ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

**కల్వకుర్తి, విశాల భారతి** వెల్దండ మండల పరిధిలోని కొట్రగేటు సమీపంలో ఉన్న ఐకాన్ పబ్లిక్ స్కూల్ పై తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం వెల్దండ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఉన్న ఐకాన్ పబ్లిక్ స్కూల్ పేరుకు అనుమతి లేదని, గతంలో ఉన్న శాస్త్ర స్కూలు పేరు మీదనే నడిపిస్తున్నారని అన్నారు. బస్సు మీద శాస్త్ర స్కూల్ అని పెట్టుకున్నారని, స్కూల్ బోర్డు ఐకాన్ పబ్లిక్ అని పెట్టుకొని ప్రచారం చేసుకుంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై తాసిల్దార్ స్పందించి వెంటనే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అర్జున్, నితిన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# తనిఖీలు నిర్వహించిన మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్

**ధర్పల్లి, విశాల భారతి** జిల్లా పాలన అధికారి ఆదేశాల మేరకు ధర్పల్లి మండల ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాస్ కేజీబీవీ, ఆదర్శ పాఠశాలు,హాస్టల్లో వంటగది,భోజనశాల విద్యార్థులు తినే ఆహారం, వారు వినియోగించే మరుగుదొడ్లను వాటి పరిశుభ్రత పరిశీలించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పిల్లలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు. అలాగే వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీజనల్ డిసీస్, ప్రసవాలు, ఇక్కడ అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు, సెక్రెటరీలు ఈజీఎస్, ఐకెపి ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం జరిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం. శ్రీనివాస్,ఎంపీడీవో బాలకృష్ణ,గ్రామ కార్యదర్శి సైపోద్దీన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడుగా రమేష్ నామినేషన్



**కల్వకుర్తి, విశాలభారతి** తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవికి వెల్దండ మండలానికి చెందిన సభావత్ రమేష్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. వెల్దండ మండల పరిధిలోని పలుగు తండాకు చెందిన రమేష్ నాయక్ 2013 నుంచి 11సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. ప్రస్తుతం రమేష్ నాయక్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆగస్టులో జరిగే యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచారు.

# మండల సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- శివర్ల రమేష్ యాదవ్



**చింతపల్లి, విశాల భారతి** ఆదివారము ఉదయం 9.30 లకు సమస్త గత ఎన్నికలను ఉద్దేశించి మండల సమావేశం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూటుపల్లి రవికుమార్ రానున్నారు. కావున మండలంలోని కార్యకర్తలు ,నాయకులు విధిగా అధిక సంఖ్యలో పాల్గొని మండల సమావేశాన్ని విజయవంతం చేయగలరని బీ జె పి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ కోరారు.



# సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చింతపల్లి, విశాల భారతి** టీ.ఎస్.యు.టి.ఎఫ్ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమంను మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘడియ గౌరారం, తీదేడు,ప్రాథమికోన్నత పాఠశాల హోమంతాలపల్లి లను సందర్శించి ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులచే యూటీఎఫ్ సభ్యులుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె. యాదగిరి మాట్లాడుతూ పాఠశాలలలో స్థానిక సంస్థలకు పారిశుద్ధ పనులు అప్పగించడం ద్వారా వారు సరైన సమయంలో పాఠశాలలను శుభ్రపరచక పోవడంతో పాఠశాలల్లో పారిశుధ్యం లోపం కనిపిస్తున్నది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని.. గత రెండు సంవత్సరాలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, మెడికల్ రీఎంబర్స్మెంట్, జి.పి.ఎఫ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య, సురేందర్, జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, యూ టి ఎఫ్ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

■ డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్



**కరకగూడెం, విశాలభారతి:** భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధి లోని,చిరుమళ్ల, బర్లగూడెం, సమత్ భట్టుపల్లి, కన్నాయిగూడెం బ్రిడ్జి లను భద్రాచలం డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్, మండల ప్రత్యేకాధికారి దినేష్ కుమార్ ( మైనింగ్, ఏడి) తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారన్నారు. గ్రామాలలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల కార్యదర్శిలు నిత్యం ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యదర్శిలు స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు తెలిపారు. గ్రామాలలో పాగింగ్, పరిశుభ్రత క్లోరినేషన్ కార్యక్రమాలు నిత్యం చేపట్టాలని ఆయన అన్నారు. ఆయన లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వారు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రోడ్లమీద నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు నీరు వెళ్లిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. వారి వెంట ఇంచార్జ్ ఎంపీడీవో దేవర వర కుమార్, కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నెలసరి సూదుల పంపిణీ

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో నెలసరి సుదులను ఏఎన్ఎం శ్రీలత పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు పెంటను ఎం ఆర్ 18 సంవత్సరాలు నిండిన బాలురకు బూస్టర్ డోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ చిన్నరాజు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి రైల్వేస్టేషన్లో ఆకస్మిక తనిఖీలు

**బెల్లంపల్లి విశాల భారతి** బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రైల్వేస్టేషన్లో నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్ తో అధికారులు తనిఖీలు చేపట్టారు. స్టేషన్ పరిసరాలు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు. పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే తమకు తెలియజేయాలని, మత్తు పదార్థాలు అమ్మిన తాగిన, తమకు సమాచారం అందించాలని రూరల్ సీఐ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అబ్దారుద్దీన్, త్రీ టౌన్ ఎస్ఐ నరేష్, టూ టౌన్ ఎస్ఐ డీ. రమేష్, స్పెషల్ ఫోర్స్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు బీమాను నమోదు చేసుకోవాలి

**వేల్పూర్ విశాల భారతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని ఏ ఈ ఓ స్నేహ తెలిపారు. పడిగల్ అంక్సాపూర్ పోచంపల్లి గ్రామాల రైతులు 59 సంవత్సరాలు లోపు ఉన్నవారు తమ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వచ్చి ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్క రైతు వచ్చి పంట భీమ చేసుకోవాలని తెలిపారు.

# విచారణ జరిపి న్యాయం చేయాలి

■ విడాకులు ఇవ్వకుండానే రెండో భార్యను చేసుకున్న వీరభద్రమ్.
■ మొదటి భార్య సుగుణ అవేదన
■ విచారణ జరిపిన మండల విద్యాధికారి పూల్చంద్



**కురవి, విశాలభారతి:** నల్లెల గాజ తండ జిపి టేకుల తండాకు చెందిన గుగులోతు వీరభద్రం ప్రభుత్వ టీచరు. ఇతనికి 1992లో రేకుల తండాకు చెందిన సుగుణతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు జన్మించారు. కొన్ని సంవత్సరాలు తర్వాత భార్యా భర్తల మధ్య మనస్పర్థలు వచ్చి ఘర్షణలు జరిగినాయి, మొదటి భార్య సుగుణ తల్లి గారి ఇంటికి వెళ్లిపోవడం జరిగింది. 27 సంవత్సరాలుగా దూరంగా ఉంటున్నారు. సుగుణ కోర్టులో కేసు వేయడం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వ టీచరు గుగులోతు వీరభద్రం మరో వివాహం చేసుకోవడం జరిగింది. వారికి ఇద్దరు సంతానం, మొదటి భార్య సుగుణతో చట్ట ప్రకారంగా విడాకులు చేసుకోకుండానే మరో వివాహం చేసుకున్నాడు. చట్టానికి తప్పుడు రిపోర్టు ఇచ్చాడు. మొదటి భార్య సుగుణ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా డి ఈ ఓ తన భర్త గుగులోతు వీరభద్రంపై నా భర్త నాకు విడాకులు చేయకుండానే రెండో భార్యను చేసుకున్నాడు అని పిర్యాదు చేసింది. తన ప్రభుత్వ ఉద్యోగం సర్వీస్ బుక్కులో నామిని పేరును రెండో భార్య పేరున ఎక్కించాడని, ఆ పేరును తొలగించాలని మొదటి భార్య అయిన నా పేరు ఎక్కించాలని. జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో, కురవి ఎంఈఓ ఫుల్ చంద్ ని ఎంక్వయిరీ ఆఫీసర్ గా, పై అధికారులు నియమించడం జరిగింది. ఈనెల 19న ఎంఈఓ టేకుల తండాకు వెళ్లి విచారణ చేయడం జరిగింది,విచారణలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# గంజాయి మహమ్మారిని నిర్మూలిద్దాం

■ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకర్

**తొర్రూరు, విశాలభారతి:** పట్టణ కేంద్రంలో భారీగా ఎండు గంజాయిని తరలిస్తున్న అంతరాష్ట్ర గంజాయి దొంగలను తొర్రూరు పోలీసులు పట్టుకున్నారు. ఈ గంజాయి (32పాకెట్ల) బరువు 60 కిలోలు దాని విలువ సుమారుగా 12 లక్షల రూపాయలు, 4 సెల్ ఫోన్స్, AP39G3761 నెంబర్ గల బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్న. తొర్రూర్ పోలీసులు తదనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ గంజాయి మత్తు పదార్థాలు గల వాటిని ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొంటూ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసై తన జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిస్తూ గుడుంబా నల్ల బెల్లం, పట్టిక లాంటి వాటిని కూడా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా తొర్రూరు పోలీసులను జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సిఐ సంజీవ, ఎస్సైలు కూచిపూడి జగదీష్, రాజు,గంధ్రతి,సతీష్, క్రాంతి కిరణ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముకుందపురం గ్రామంలో అమ్మ మాట కార్యక్రమం

**పాలకీడు, విశాలభారతి:** నేరేడుచర్ల మండలంలోని ముకుందపురం అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట, అంగన్వాడి బాట కార్యక్రమంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడి విద్య,ఆట, పాట,సృజనాత్మకత మంచి అలవాట్లు వీటితోపాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుంది. కాబట్టి పిల్లలని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ డి సువర్ణ, స్కూల్ హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు,మరియు టీచర్లు, ఆయా మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ధర్నా

**బెల్లంపల్లి విశాల భారతి** బెల్లంపల్లి సింగరేణి బ్లాకులను వేలం నుండి ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు శనివారం గోలేటి డివిజన్ సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ఐ ఎఫ్ టి యు, రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ అధ్యక్షత వహించగా ఐక్యవేదిక నాయకులు హెచ్ ఎం ఎస్ నుండి జక్కుల నారాయణ,ఎప్టు నుండి ఎండి చాంద్ పాషా, టి ఎస్ యు ఎస్ నుండి నీరటి రాజన్న, ఏఐఎఫ్ టు యు నుండి జి రాములు,టి ఎన్ టి యు సి నుండి ఈ టి. మణిరం సింగ్, ఐఎఫ్టియు నుండి మేకల రాములు ధర్నాలో పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ, సింగరేణిని కాపాడుకోవడమే తమ లక్ష్యమని ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరగకుండా చూడడమే తమ అందరి ఎజెండా అని వారు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికులకు అన్యాయం జరగకుండా చూస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో

**పినపాక, విశాలభారతి:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పినపాక మండలంలో పలు రహదారులతో పాటు పంట పొలాలు జలమయమయ్యాయి. శనివారం పినపాక మండల పరిధిలో గల ఎల్చిరెడ్డిపల్లి, ఉప్పాక, సింగిరెడ్డిపల్లి బయ్యారం గ్రామపంచాయతీలలో పినపాక ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఉప్పాక గ్రామంలో చెరువుకు అలుగుతో మార్తా సంపత్ ఇంటి ముందు నుండి యుపిఎస్ పాఠశాల వరకు ప్రవహిస్తున్న అలుగు ను పరిశీలించారు. ఎల్చిరెడ్డిపల్లి గ్రామంలో డ్రైనేజీ ని పరిశీలించారు. సింగిరెడ్డిపల్లి వెంకటరావుపేట గ్రామంలో పలు రహదారులను పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా వీడ్కోలు సమావేశం

**మహబూబాబాద్, విశాలభారతి:** జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు జి .శ్రీనివాస్ , డి.శ్రీనివాసులు ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా, తెలుగు ఉపాధ్యాయురాలు తండా వనజ కి లాంగ్వేజ్ పండిట్ అప్గ్రేడేషన్ లో భాగంగా స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) గా జడ్పీహెచ్ఎస్ బయ్యారం కు ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా నలుగురికి ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. తండ వనజ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయురాలు తండా వనజ మాట్లాడుతూ నేను 9 సంవత్సరాలు ఈ పాఠశాలలో చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని, తోటి ఉపాధ్యాయులు అందరూ మంచి సహకారం అందించారని, ప్రతి ఉపాధ్యాయునికి పదోన్నతి అనేది ఎప్పుడో ఒకప్పుడు వస్తుంది. అలాగే వేరే స్కూలుకు మారడం సహజం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్, రామ సహాయం శ్రీధర్ రెడ్డి, ఉప్పలయ్య సోహెన్ బీకె శ్రీనివాసరావు, మల్లారెడ్డి, సోమేశ్వర్, ఝాన్సీ, తిరుపతి, శిభారాణి, సతీష్ కుమార్ వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్ లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి



**వేల్పూర్ విశాల భారతి** వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని డాక్టర్ శరత్ చంద్ర పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రోడ్లపై ఉండే తినుబండారాలను తినకూడదని కలుషిత నీరు తాగకుండా ఉండాలని కలరా డయేరియా వ్యాధులు దరిచేరకుండా ఇంట్లో వేడి చేసిన నీరు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఇంట్లో కుండీల్లో గాని కూలర్ లో నిల్వ ఉన్న ఉన్న నీరును తొలగించినట్లయితే దోమలు రాకుండా ఉంటాయని దోమల వల్ల డెంగ్యూ మలేరియా వ్యాధులకు వ్యాధులు విస్తరిస్తాయని ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని అన్నారు. ఎవరికైనా గ్రామాల్లో కలరా డయేరియా వంటివి వచ్చినట్లయితే దగ్గరలో ఉన్న ఆశ వర్కర్ ను సంప్రదించి ఏఎన్ఎం ల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లయితే తగిన చికిత్స అందిస్తామని అన్నారు.



# మానవత్వం చాటుకున్న సైదులు

**శాలిగౌరారం, విశాలభారతి:** ఎక్కడ నుంచి వచ్చాడో తెలియని మతి స్థిమితం లేని ఒక అనాథ శాలిగౌరారం మండల కేంద్రంలో మూడు సంవత్సరాల నుంచి తిరుగుతున్నాడు. చింపిరి జుట్టు, మాసిపోయిన బట్టలు వేసుకొని తిరుగుతున్న అనాథను శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన బట్ట చిన సైదులు శుక్రవారం చేరదీ శాడు.గుండు చేయించి నూతన దుస్తులు దరింప చేసి కేక్ కట్ చేయించి పలువురి చేత తిపిపించాడు. కడుపు నిండా అన్నం పెట్టి సైదులు అనాథ ను అక్కున చేర్చుకున్నాడు. గతంలో మూడు పర్యాయాలు కూడా సైదులు అనాథను చేరదీసి సపర్యలు చేసి మానవత్వం చాటుకున్నాడు.

# పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



**సైదాపూర్, విశాల భారతి** జీవితంపై విరక్తి చెంది ఓ మహిళ పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని ఎలబోతారం గ్రామంలో జరిగింది. మొలుగు లక్ష్మి (70) గత కొంతకాలంగా అనారోగ్యం, బీపీ, షుగర్ ఆస్తమా, నరాల బలహీనత,వ్యాధులతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది, శుక్రవారం ఉదయం బహిర్భూమికి అని వెళ్లి ఏదో క్రిమిసంహారక మందు తాగి కొట్టుమిట్టాడుతుండగా మృతురాలి భర్త మొలుగు నర్సయ్య వారి బంధువుల సాయంతో హుజురాబాద్ ఆసుపత్రికి తీసుకపోయారు. అక్కడ డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా శనివారం మృతి చెందినట్లు మృతురాలి భర్త నర్సయ్య తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు.

# లారీని దారి మళ్లించిన దుండగులు

■ దోపిడికి గురైన మిర్చి లారీ
■ గుంటూరు నుండి పాట్నా వెళ్లాల్సిన మిర్చి లోడ్

**మణుగూరు, విశాలభారతి:** గుంటూరు నుండి పాట్నాకు వెళ్లాల్సిన మిర్చిలోడు లారీని దారి దోపిడి ఘరానా మోసగాళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కమలాపురం గ్రామానికి తీసుకు వచ్చారు. అనుమానాస్పదంగా ఉన్న ఈ లారీని చూసిన ఇసుక లారీ డ్రైవర్లు మణుగూరు పోలీస్ సిఐ సతీష్ కుమార్ కు సమాచారం ఇవ్వగా హుటాహుటిన సంఘటన స్థలానికి పోలీస్ సిబ్బందితో సిఐ సతీష్ కుమార్ కమలాపురం గ్రామానికి వెళ్ళి మిర్చి లోడుతో ఉన్న లారీని పోలీస్ స్టేషన్ కి తరలించారు.
దుండగులను మణుగూరు పోలీసుల అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లుగా మణుగూరు సీఐ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. అసలు డ్రైవర్,క్లీనర్ ఏమైనట్టు అనేది మిస్టరీగా ఉంది. మిర్చి లోడు లారీ యజమాని శుక్రవారం గుంటూరు,పెద్దకాకాని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. మణుగూరు కమలాపురంలో మిర్చి లారీనీ తీసుకొచ్చిన వారిని ప్రకాశం, కృష్ణ, కోనసీమ, భద్రాద్రి, జిల్లాలకు సంబంధించిన నలుగురు వ్యక్తులు మణుగూరు సిఐ సతీష్ కుమార్, ఎస్సై రంజిత్ అరెస్టు చేసి ఒక కారు తో పాటు మిర్చి లారీని స్వాధీనం చేసుకున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com




# ముదిరాజ్ లను బిసి-ఎలో చేర్చాలి

**దేవరుప్పుల, విశాల భారతి** మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ముదిరాజ్ కులస్తులను బిసిడి నుంచి బిసిఎలో చేర్చాలని డిటి నవీన్ కుమార్ కు దేవరుప్పుల మండల ముదిరాజ్ సొసైటీల అధ్యక్షుడు నర్ర సోమశేఖర్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగరబోయిన మల్లయ్య, మండల ముదిరాజ్ సభ్యులు శనివారం వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ అనాదిగా అర్థికంగా వెనకబడి, అధిక జనాభా గల ముదిరాజ్ లకు ప్రభుత్వం బిసిఎ లో చేర్చి తమ అభివృద్ధికి సహకరించాలని, మండల కేంద్రాల్లో చేపల మార్కెట్ లు ఏర్పాటు చేయాలని, సబ్సిడీ చేప పిల్లలు కాకుండా నగదు అందిస్తే నాణ్యమైన చేప పిల్లలను సొసైటిలే కొనుగోలు చేస్తాయని, ముదిరాజ్ మహిళా సంఘ సభ్యులకు ఇరవై లక్షల రూపాయలు చొప్పున రుణాలను అందించాలని కోరారు.vఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సొసైటీల అధ్యక్షులు బోందుగుల సోమయ్య ,కాశబోయిన మల్లేష్ ,భువనగిరి మారయ్య,తునికి అంజయ్య,దండు యాదగిరి నాయకులు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన

# శిక్షణ ఎంతో సంతృప్తినిచ్చింది

■ కొత్తపల్లి శ్రీకాంత్



**చిగురుమామిడి, విశాల భారతి:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన విశ్వకర్మ సంఘము అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనలో ఐదు రోజులపాటు ఇచ్చిన శిక్షణ తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టి తమకు శిక్షణ ఇచ్చి మెలకువలు నేర్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు. తాము ఎంచుకున్న వృత్తిలో ఎలా విజయవంతంగా ముందుకు వెళ్లాలో, జీవితంలో ఎలా సక్సెస్ కావాలో శిక్షణలో అద్భుతంగా వివరించారని, ట్రైనర్స్ కు కొత్తపల్లి శ్రీకాంత్ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంలో పనిముట్లు,యంత్ర పరికరాలు కొనుగోలు చేసేందుకు పెద్ద మొత్తంలో సబ్సిడీపై ఆర్థిక సహాయం చేస్తే తమ వృత్తిలో మరింత ముందుకు వెళ్తామని, సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ పదిమందికి ఉపాధి కల్పిస్తామని శ్రీకాంత్ తెలిపారు.



# బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం

**పాలకీడు, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల పట్టణ మండలం, మరియు పాలకీడు మండల స్థాయి కార్యవర్గ సమావేశాన్ని హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపీ రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి చల్ల శ్రీలతరెడ్డి పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణాలో 17 సీట్లకు గాను 8 సీట్లను గెలిపించి కాంగ్రెస్ పార్టీ తో సరి సమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గం సెల్యూట్ చేస్తుంది అన్నారు.
పార్టీ భవిష్యత్ కార్యాచరణను వివరిస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల జాప్యం గురించి తెలియజేస్తూ రేషన్ కార్డులు, ఆయుష్మాన్ భారత్, ఫీజు రియంబర్స్మెంట్, రుణమాఫీ, రైతు భరోసా, విద్యార్థులకు ఇచ్చిన విభాగం గ్యారెంటీ, క్షీణించిన శాంతిర భద్రతలు, గ్రామపంచాయతీలకు గ్రహణం, ధరణి ప్రక్షలన, పునాది పడనీ ఇందిరమ్మ ఇల్లు, కాళేశ్వర ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ టాపింగ్ అక్రమాలు, విద్యుత్ కొనుగోలు అవినీతి, దాన్యం కుంభకోణం, గొర్రెల పంపిణీ స్కాము, తదితర అంశాలపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ, మండల అధ్యక్షులు పార్థనబోయిన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ప్రభుత్వంలో

# మహిళలకు రక్షణ కరువైంది

■ జి ఝాన్సీ పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు

**కోదాడ, విశాలభారతి:** కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళకు రక్షణ కరువైందని, లైంగిక వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, గృహ హింస మరింత పెరిగాయని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి ఝాన్సీ అన్నారు. కోదాడలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సూర్యాపేట జిల్లా 7వ మహాసభలు స్థానిక లాల్ బంగ్లాలో కామ్రేడ్ రామలింగమ్మ పీ లక్ష్మి, వాణిశ్రీ ల అధ్యక్షతన శనివారం జరిగాయి. ఈ మహాసభలలో మహిళ హక్కుల కోసం పోరాడి అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. మహాసభకు ముందు పిఓడబ్ల్యు జెండాను ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రామలింగమ్మ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జి ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం కోసం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమభాగామ్యం కోసం గత అర్ధ శతాబ్దంలో పిఓడబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పి ఓ డబ్లు బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ, మేకల రాజేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత, బయ్య జయమ్మ, పోలే బోయిన ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.







# వైభవంగా గీతం 15వ పట్టభద్రుల దినోత్సవం

■ ముఖ్య అతిథిగా పాల్గొన్న బార్కేస్ బ్యాంక్ పూర్వ సీఈవో రామ్ గోపాల్
■ 1,325 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం
■ అత్యుత్తమ ప్రతిభ చాటిన 23 మందికి బంగారు పతకాలు



**పటాన్‌చెరు,విశాలభారతి:**పటాన్‌చెరు సమీపంలో నెలకొని ఉన్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం 15వ పట్టభద్రుల దినోత్సవం (స్నాతకోత్సవం) వైభవంగా నిర్వహించారు. గీతం ఇంచార్జి ఉపకులపతి ప్రొఫెసర్ వై.గౌతమరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బార్క్లేస్ బ్యాంక్ ఇండియా పూర్వ సీఈవో రామ్ గోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి 202324 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, ఫార్మశీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులు పూర్తిచేసిన 1,490 మంది పట్టాలు పొందడానికి అర్హత సాధించారు. కాగా, ప్రత్యక్షంగా 1,325 మంది, పరోక్షంగా (ఇన్ ఆబ్సెన్సియా) 69 మంది పట్టభద్రులకు డిగ్రీలను, 23 మంది ప్రతిభావంతులకు బంగారు పతకాలను అందజేశారు. బీటెక్ 708, ఎంటెక్ 13, బీఎస్సీ 103, ఎమ్మెస్సీ 72, ఎంఏ బీఏలో 67, ఎంబీఏ 93, బీబీఏ 149, బీకాం 22, బీ.ఫార్మశీఎం.ఫార్మశీ 27, బీ.ఆర్కిటెక్చర్ 24, పీహెచ్డీలో 24 మంది పట్టభద్రులయ్యారు. ఈసీఈ విభాగంతో పాటు బీటెక్ టాపర్ గా నిలిచిన కె.కీర్తికి గీతం అధ్యక్షుడి పేరిట నెలకొల్పిన రెండు బంగారు పతకాలను అందుకోగా, పీజీ బెస్ట్ ఆల్రౌండర్ గా ఎంబీఏ విద్యార్థి శివకుమార్ శివాంజలి, యూజీ బెస్ట్ ఆల్రౌండర్ గా బీఎస్సీ విద్యార్థిని వర్ష మెథైలి నిమ్మకాయల బంగారు పతకాలను అందుకున్నారు. పచ్చటి ప్రకృతి మధ్య సుందర ప్రాంగణంలో నెలకొని ఉన్న గీతం ప్రాంగణానికి వెళ్లే దారులన్నీ బ్యానర్లతో అలంకరించారు. అంతర్జాతీయ సదస్సులను తలపించేలా దారుల వెంట బారులు తీరిన రంగు రంగుల జెండాలు మరింత శోభను ఇనుమడింపజేశాయి. అందంగా తీర్చిదిద్దిన రంగవల్లులు, పూల అలంకరణలు వీనుల విందు చేశాయి. పట్టాలను అందుకోవడానికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఆవరణలో సందడి నెలకొంది. తమంత ఎదిగి ప్రయోజకులవుతున్న పిల్లలను చూసుకుంటూ తల్లిదండ్రులు మురిసిపోగా, పట్టాలు అందుకున్న విద్యార్థులు హిప్ హిప్ హుర్రే నినాదాలతో తమ హర్షాధ్వానాలను వ్యక్తపరిచారు. తల్లిదండ్రుల ఆత్మీయ ఆలింగనాలు, మిత్రులను హృదయానికి హత్తుకుపోవడం వంటి దృ శ్యాలు వాతావరణాన్ని ఆహ్లాదకరం చేశాయి. పట్టభద్రులంతా తెల్లని దుస్తులు, ఎర్రని కండువాలతో వచ్చి భారతీయను వ్యక్తపరిచారు. దీనితో ప్రాంగణమంతా దవళవర్ణ శోభితంగా మారింది. బంగారు పతక విజేతలు, పట్టభద్రులు పలువురు గీతంతో తమకున్న అనుబంధం, అక్కడ ఎదిగిన తీరు, విద్యనభ్యసించేటప్పటి పలు మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. మొత్తంగా పండుగ వాతావరణంలో గీతం 15వ పట్టభద్రుల దినోత్సవం విజయవంతంగా ముగిసింది.



## తీర ప్రాంతాన్ని పరిశీలించిన

# మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

**శాలిగౌరారం, విశాలభారతి:** ప్రాజెక్టుకు వచ్చే నీటి కాలువను పల్లివాడ, సూరారం తుర్కపల్లి అమ్మనబోలు శాలిగౌరారం ప్రాజెక్టులోకి వచ్చే రాచ కాలువను శనివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాడ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాలువ సాఫీగా వచ్చేందుకు షట్టర్ల వద్ద గడ్డి చెత్తాచెదారం చేరడంతో కొంత వరద నీరు సాఫీగా రాకుండా అడ్డుపడుతుండడం వల్ల అధికారులు కాలువను సాఫీగా చేయిస్తే పంటలకు అనుగుణంగా నీరు వస్తుందని కోరారు. చాడ సురేష్ రెడ్డి వెంట పడాల సైదులు , పడాల వెంకన్న ,వడ్లకొండ సైదులు , తదితరులు ఉన్నారు.



# కేజీబివి పాఠశాలలకు నిధులు విడుదల చేయాలి

■ టిఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

**కురివి, విశాలభారతి:** యుటీఎఫ్ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కేజీబివి, నేరడ, తట్టుపల్లి, కురవి పాఠశాలల్లో పాల్గొని మాట్లాడుతూ కేజీబివి పాఠశాలలకు వార్షిక బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని, పాఠశాలలకు ట్యాబ్ లు ఇవ్వాలని, కేజీబివి పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలో ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేయాలనీ, కేజీబివి ఉపాధ్యాయులను, సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, కేర్ టేకర్లను నియమించాలని అన్నారు. పెండింగ్ డిఏ లను, ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె రాజశేఖర్, బాలరాజు, అష్మాత్ పాషా తదితరులు పాల్గొన్నారు.





# బీడీఎల్ పరిశ్రమలో విషాదం

**- గన్ మిస్ ఫైర్.. సిఐఎస్ఎఫ్ జవాన్ మృతి**

**పటాన్ చెరు,విశాలభారతి:**సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. గన్ మిస్ ఫైర్ కారణంగా జవాన్ మృతి చెందడంతో పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బీడీఎల్ పోలీస్ స్టేషన్ సీఐ స్వామి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా అరుకు మండలం జూనుతుల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (37) సీఐఎస్ఎఫ్ లో విధులు నిర్వహిస్తూ సంవత్సరం క్రితం బీడీఎల్ పరిశ్రమకు బదిలీపై వచ్చి సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 5:30 సమయంలో పరిశ్రమలోని వాచ్ టవర్ డ్యూటీ ముగించుకొని సిఐఎస్ఎఫ్ యూనిట్ బ్యారక్ లైన్ లో బస్సు దిగే క్రమంలో చేతిలో ఉన్న ఎన్సాస్ రైఫిల్ మిస్ ఫైర్ అయ్యింది. గన్ లోని బుల్లెట్ నేరుగా గొంతులో నుండి తలలోకి దూసుకెళ్లి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ స్వామి గౌడ్ తెలిపారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

■ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి:**ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధికారులను సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ స్టాఫ్, హెల్త్ సిబ్బందితో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మున్సిపల్ పరిధిలో అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అపార్ట్మెంట్ల సెల్లార్లలో నీరు నిల్వ ఉండకుండా సంపులు ఏర్పాటు చేసుకుని నీటిని వెంట వెంటనే బయటికి పంపించే విధంగా చూడాలని చెప్పారు. విద్యుత్ పానెల్ బోర్డులను వర్షాలకు తడవకుండా ఫస్ట్ ఫ్లోర్లో ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి,మెడికల్ ఆఫీసర్ రాధిక, అమీన్ పూర్ సిఐ సదా నాగరాజు, మున్సిపల్ టీపిఓ పవన్, ఆర్ఓ వెంకటరామయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్, మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



# సఫాయి అప్నావో, బిమారీ భగావో' కార్యక్రమం ప్రారంభం

■ పరిశుభ్రమైన, వ్యాధి రహిత వాతావరణంపై అవగాహన
■ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:**పరిశుభ్రమైన మరియు వ్యాధి రహిత వాతావరణాన్ని కలిగి ఉండటానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో "సఫాయి అప్నావో, బిమారీ భగావో' కార్యక్రమాన్ని మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. స్వచ్ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) ఫేజ్ 2లో భాగంగా ముఖ్యంగా వర్షాకాలంలో మెరుగైన పారిశుధ్యం,పరిశుభ్రత, వ్యర్థాల సేకరణ కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లను క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మన ఇంటితో పాటు మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని తద్వారా సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా ఉంటాయన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలపై పకడ్బందీ చర్యలు చేపట్టాలని డ్రైనేజి, నాలాలతో పాటు చెరువుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే పనులను చేపట్టాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మురళి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, రమణరెడ్డి, కైసర్, వెంకన్న, అనిల్, విట్టల్, దుర్గయ్య, యూసఫ్ అలీ, రామకృష్ణ రావు, పారిజాత , శ్యామ్రావు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ధర్నాను విరమించిన మిషన్ భగీరథ కార్మికులు

**నూతనకల్, విశాలభారతి:** గత ఐదు నెలల పెండింగ్ వేతనాల చెల్లించాలని న మిషన్ భగీరథ కార్మికులు చిల్పకుంటలో ధర్నాకు దిగారు. స్పందించిన ఉన్నతాధికారులైన ఈఈ అరుణాకర్ రెడ్డి , డి ఈ రాజేందర్ , ఏ ఈ అశోక్ ప్లాంట్ కు సందర్శించి కార్మికుల సమస్యలను తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం ఏజెన్సీ వారితో మాట్లాడరు. ఒక నెల జీతాన్ని రేపటిలోగా చెల్లించి మిగతా 4నెలల జీతాన్ని వచ్చేనెల 20వ తేదీ లోపు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీనితో మిషన్ భగీరథ కార్మికులు ధర్నాను విరమించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతి శీల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)జిల్లా సహాయ కార్యదర్శి మొగుళ్ళ గోపాల్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి 16 వేల మంది కార్మికుల సమస్యల గురించి ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్రంలో 11 ఏజెన్సీలు ఉన్నాయని దీనితో సకాలంలో వేతనాలు అందించడం లేదు. దీనిని ముఖ్యమంత్రి అర్థం చేసుకొని ఆ సమస్య పరిష్కారానికి పూనుకోవాలని కోరారు. నెలల తరబడి జీతాలు ఇవ్వకపోతే కుటుంబాల గడవడం కష్టంగా ఉందని, దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించే విధంగా ఏజెన్సీలు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రకృతిశిల మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) గ్రామ అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, రామకృష్ణ, సైదులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

- **బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**కోదాడ, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరాలు గడుస్తున్నా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకార వేతనాలు మంజూరు కావడం లేదని కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని అన్నారు. పై చదువుల కొరకు సర్టిఫికెట్స్ అవసరం ఉన్నందున వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయాలను వెంటనే చెల్లించాలని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వమే ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశ పెట్టినందున ఆ పథకానికి కట్టుబడి ఉండి వెంటనే బకాయిలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలన్నారు.

## రెడ్డి జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లు రామచంద్రారెడ్డి

**తుంగతుర్తి, విశాలాభారతి:** మండల పరిధిలోని గానుగుబండ గ్రామ మాజీ సర్పంచ్ గా తుంగతుర్తి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షునిగా గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలోని పేదవారికి తనవంతు సహాయాన్ని అందిస్తూ గ్రామంలో ప్రతి ఒక్క సమస్యను తన సమస్యగా భావిస్తూ సేవను అందించారు.ఆయన చేసిన కృషి ఫలితంగా గానుగుబండ గ్రామాన్ని అన్ని వసతులతో తీర్చి దిద్దిన ఘనత నల్లు రామచంద్ర రెడ్డికి దక్కిందన్నారు. నల్లు రామచంద్ర రెడ్డి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నేను మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే తపనతో సొంత నిధులతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు అదే విధంగా జిల్లా అధికారుల నుండి రాష్ట్ర అధికారుల వరకు గ్రామ సర్పంచి చేసిన కృషికి ఫలితంగా ఎన్నో



అవార్డులు రావడం ఎన్నో సంస్థల నుండి పక్క రాష్ట్రాలకు కూడా వెళ్లడం ఆహ్వానించడం జరిగిందన్నారు.

## కోనో కార్పస్ చెట్లను తొలగించండి

- **బీసీ ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**
- **సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు బహిరంగ లేఖ**

**పాలకీడు, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న కోనో కర్పస్ చెట్లు తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళధనుంజయ నాయుడు అనంతరం పాలక వీడు మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. దీని పేరు కోనో కార్పస్ మొక్క అని,, లేదా దుబాయ్ టేకు అని కూడా పిలుస్తారని, ఈ మొక్క మానవ మనుగడతో పాటు జీవకోటికి కూడా అత్యంత ప్రమాదకరమైన మొక్క అని అన్నారు. ప్రపంచంలోని అన్నిదేశాలలో ఈ మొక్కను ధ్వంసం చేశారని ఈ మొక్క యొక్క పుప్పొడి పీల్చుకుంటే ఊపిరితిత్తులు రాయి లాగా మారిపోయి మనుషులు మరియు జంతువులు చనిపోతాయని అన్నారు. ఈ మొక్కలపై ఎటువంటి పక్షులు వాలవని కనీసం చీమలు కూడా పాకవని, అలాగే ఎటువంటి జంతువులు తినవు అని అంతేకాక కలప ను వంట చెరుకు కి వాడితే ఊపిరితిత్తులకు క్షయ వ్యాధి వస్తుందని నిర్ధారణ అయిందని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం ఇతర దేశాల నుంచి తెప్పించి వందల కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు ఇరు వైపులా నాటించిందని అన్ని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో మరియు ప్రజలు ఎక్కువ సంఖ్యలో గుమి కూడే దేవాలయాలు,మందిరాలు, మసీదుల వద్ద ఇబ్బడి ముబ్బడిగా ప్రజాధనంతో నాటించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టారని అన్నారు.



## నరకయాతన పడుతున్న సింగరేణి కార్మికులు

- **ఓసి-2 సైట్ వెళ్లాలంటే వర్కర్లకు నరకయాతనే**
- **ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మికులు**

**మణుగూరు విశాల భారతి :** సింగరేణి కాలరీస్ ఓసి 2 లో నూతనంగా నిర్మించిన సైట్ ఆఫీస్ వద్దకు వెళ్లాలంటే సింగరేణి కార్మికులు నరకయాతన పడుతున్నారు. కొండాపురం సిఎస్ పి రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల కార్మికులు జారి పడి గాయాలు తాకిన దాఖలాలు ఎక్కువనే, వరద వస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇది ఇలా ఉండగా ఎస్ అండి సెక్షన్లో కార్మికులు ఇన్ అవుట్ పడి విధుల రాకపోకలకు ద్విచక్ర వాహనాల పై ప్రయాణం మరింత భయంకరంగా మారుతోంది . దానికి తోడు సులభ్ కాంప్లెక్స్ వెళ్లడానికి దారి లేదు, వాటిని శుభ్రం చేయడానికి కూడా స్రావెంజర్లు లేక దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా గాని పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. త్రాగు నీరుకు ఓఆర్ ప్లాంటు కూడా లేకపోవడంతో వారి బాధలు వర్ణనా తీరం.ఇప్పటికైనా ఓసి టు అధికారులు స్పందించి నూతన సైట్ ఆఫీసు వద్ద కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.





## అర్హులందరికీ రుణమాఫి

- **బిఆర్ఎస్ నేతల విషప్రచారాలను నమ్మొద్దు**
- **ఆల్గునూరు లో చెక్కుల పంపిణీ**
- **తుంగతుర్తి ఎంఎల్ఏ మందుల సమేల్**

**నూతనకల్ విశాలభారతి:** అర్హులందరికీ రుణమాఫి జరుగుతుందని బిఆర్ఎస్ నేతల విషప్రచారాలను ప్రజలు నమ్మొద్దని తుంగతుర్తి ఎంఎల్ఏ మందుల సమేల్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం అలుగునూరు గ్రామంలో కొన్ని రోజులు క్రితం రెండు కుటుంబాలకి చెందిన గేదెలు కరెంట్ షాక్ తో మృతి చెందాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎంఎల్ఏ మందుల సమేల్ అనంతరం ఆ గ్రామానికి వెళ్లి సంబంధిత అధికారులకు తెలియజేసి రైతు కుటుంబాలకు నష్టపరిహారం కింద దుండిగల లింగరాజు కుటుంబానికి 1,20,000 రూపాయల చెక్కు మల్లె బోయిన కాటమయ్య కుటుంబానికి 40 వేల రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ది రైతు ప్రభుత్వమని పేర్కొన్నారు.మరి కొన్ని రోజుల్లో 2 లక్షల రుణమాఫి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ , మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు ,మండల కాంగ్రెస్ నాయకులు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ చెట్లను తొలగించండి

- **బీసీ ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**
- **సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు బహిరంగ లేఖ**

**పాలకీడు, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న కోనో కర్పస్ చెట్లు తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళధనుంజయ నాయుడు అనంతరం పాలక వీడు మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. దీని పేరు కోనో కార్పస్ మొక్క అని,, లేదా దుబాయ్ టేకు అని కూడా పిలుస్తారని, ఈ మొక్క మానవ మనుగడతో పాటు జీవకోటికి కూడా అత్యంత ప్రమాదకరమైన మొక్క అని అన్నారు. ప్రపంచంలోని అన్నిదేశాలలో ఈ మొక్కను ధ్వంసం చేశారని ఈ మొక్క యొక్క పుప్పొడి పీల్చుకుంటే ఊపిరితిత్తులు రాయి లాగా మారిపోయి మనుషులు మరియు జంతువులు చనిపోతాయని అన్నారు. ఈ మొక్కలపై ఎటువంటి పక్షులు



వాలవని కనీసం చీమలు కూడా పాకవని, అలాగే ఎటువంటి జంతువులు తినవు అని అంతేకాక కలప ను వంట చెరుకు కి వాడితే ఊపిరితిత్తులకు క్షయ వ్యాధి వస్తుందని నిర్ధారణ అయిందని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం ఇతర దేశాల నుంచి తెప్పించి వందల కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు ఇరువైపులా నాటించిందని అన్ని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో మరియు ప్రజలు ఎక్కువ సంఖ్యలో గుమి కూడే దేవాలయాలు,మందిరాలు, మసీదుల వద్ద ఇబ్బడి ముబ్బడిగా ప్రజాధనంతో నాటించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టారని అన్నారు.




## ప్రభుత్వ నిషేధిత గంజాయి పట్టివేత

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చంద్రుపట్ల గ్రామ శివారులో కొందరు వ్యక్తులు ప్రభుత్వ నిషేధిత గంజాయి సేవిస్తున్నారని, పై అధికారుల సమాచార ఆదేశాల మేరకు పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ మరియు సిబ్బందితో అక్కడికి వెళ్ళగా ఎనిమిది మంది వ్యక్తులు అనుమానాస్పందన స్థితిలో కనిపించారు, పోలీసులు వారిని పట్టుకొనుటకు ప్రయత్నించగా కొందరు పారిపోగా ముగ్గురు వ్యక్తులు టేకులగూడెం గ్రామానికి చెందిన జవ్వ గణేష్ మరియు మహా ముత్తారం మండలం కనుకునూరు గ్రామానికి చెందిన దాట్ల శ్రావణ్ కుమార్, మారబోయిన శివరామకృష్ణ అనే వ్యక్తులు పట్టుబడ్డారు. వారిని తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తుల వద్ద 168 గ్రాముల, ప్రభుత్వ నిషేధిత గంజాయి దొరికింది. పట్టుబడ్డ వ్యక్తుల నుండి 168 గ్రాముల గంజాయి మరియు 7 స్మార్ట్ ఫోన్, 1 కీప్యాడ్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.




## ప్రపంచీకరణతో సాంకేతిక నిపుణుల అవసరం పెరిగింది

- **ఓయూ టెక్నాలజీ పట్టభద్రులకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు**
- **జమ్మూకాశ్మీర్ కాస్మిర్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ప్రో.రవీంద్రానాద్**

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ కళాశాల విద్యార్థుల పట్టాల ప్రదాన కార్యక్రమం శనివారం కళశాల ఆడిటోరియంలో ఘనంగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో 20202024 విద్యాసంవత్సరంలో బీటెక్ పూర్తి చేసిన వారికి పట్టాలతో పాటు ప్రతిభ చూపిన 4 టాపర్స్ బి. స్నేహిత రెడ్డి , రెండు బంగారు పతకాల తో పాటుగా బి.కీర్తన ,యం.ముఖేష్ లకి బంగారు పతకాలు అందజేశారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింత సాయిలు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కాశ్మీర్ వీసీ, ఎన్ ఐ టి శ్రీనగర్ డైక్టర్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ హాజరై విద్యార్థులకు బంగారు పతకాలు, అవార్డులు, స్కాలర్షిప్పులు, ర్యాంకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. టెక్నాలజీ విద్యార్థులకు అనేక అవకాశాలు, భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. విద్యార్థులు వారి వారి రంగాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే నైపుణ్యం సాధించుకోవాలని సూచించారు.సమాజంలో ఉన్న సమస్యలపై కూడా దృష్టి సారించాలని కోరారు. గ్లోబలైజేషన్ ప్రభావంతో విద్యార్థులకు అందుతున్న అవకాశాల గురించి వారికి చెప్పారు. ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రస్తుత ప్రపంచంలో ప్రపంచీకరణ ప్రభావంతో సాంకేతిక నిపుణుల అవసరం పెరిగిపోయిందని అన్నారు. విద్యార్థులు దీనిని గమనించి అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఓయూ టెక్నాలజీ కళాశాల నుంచి పట్టభద్రులైన విద్యార్థులకు దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా ఒక గుర్తింపు ఉందని, దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉంటుందన్నారు. ఈ వేడుకలలో గత విద్యా సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన నలుగురికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మొత్తం 116 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. మరో నలుగురు విద్యార్థులకు తొలిసారిగా బీటెక్ ఆనర్స్ లో డిగ్రీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సభ్యుడు ఆలూమిని అధ్యక్షుడు రాజ మహేంద్రరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొ. రమేష్ కుమార్ , ఫ్యాకల్టీ ఆఫ్ పార్మసీ డీన్ ప్రొఫెసర్ వీవీ బసవరావు, ప్రొఫెసర్ హయవదన కళశాల ప్రొపెసర్స్ ,పూర్వ విద్యార్థులు ,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## కేటీఆర్ ను కలిసిన వాలే శెట్టి క్రాంతి

**పటాన్ చెరు,విశాలభారతి:** బీఆర్ఎస్ విద్యార్థి విభాగం సర్కిల్ అధ్యక్షుడు వాలే శెట్టి క్రాంతి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను కలిశారు. నగరంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నామని అధైర్య పడవద్దని,మీ రాజకీయ భవిష్యత్తుకు భరోసా మదే అని కేటీఆర్ భరోసా ఇచ్చినట్టు తెలిపారు. కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, ప్రజల పక్షాన నిలబడి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తీసుకపోయి పార్టీకి కృషి చేయాలని సూచించారని చెప్పారు. విద్యార్థి నాయకులు, యువతకు పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారని క్రాంతి తెలిపారు.




## ముగిసిన వాణిజ్య సదస్సు

- **15 పోటీల్లో పోటా పోటీగా సత్తా చాటిన విద్యార్థులు**

**సికింద్రాబాద్ ,విశాలభారతి :** ఓయూ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ & బిజినెస్ మేనేజ్మెంట్, వాణిజ్య విభాగం గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న కామర్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఫెస్ట్, వాణిజ్య 2024, సదస్సు శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మా గాంధీ, పాలమూరు, శాతవాహన మరియు తెలంగాణ విశ్వవిద్యాలయం వాటి అనుబంధ మరియు అనుబంధ కళాశాలల నుండి 390 మంది పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఓయూ ఓఎస్డీ ప్రో. రెడ్డి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాణిజ్య 2024 లో విద్యార్థులు అంకితభావం, చురుకైన భాగస్వామ్యాన్ని ప్రొ. నాయక్ ప్రశంసించారు. విద్యార్థుల ఆచరణాత్మక జ్ఞానం మరియు నైపుణ్యాలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాల అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇవి వారి భవిష్యత్ వృత్తికి కీలకం. ఆర్థిక వృద్ధిని నడిపించడంలో వాణిజ్యం యొక్క పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటానికి సన్నద్ధమవుతూ విద్యార్థులు తమ విద్యా మరియు వృత్తిపరమైన ప్రయత్నాలలో శ్రేష్ఠతను కొనసాగించమని ప్రోత్సహించారు.

ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ విద్యార్థుల ఉత్సాహం, నిబద్ధత పట్ల వాణిజ్య విభాగం అధిపతి ప్రొఫెసర్ డి. చెనప్ప హర్షం వ్యక్తం చేశారు. వాణిజ్య 2024 ను అద్భుతమైన విజయాన్ని సాధించడంలో అధ్యాపకులు మరియు నిర్వాహక బృందం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. ఫెస్ట్ సందర్భంగా పొందిన జ్ఞానం మరియు అనుభవాలను తమ విద్యా మరియు వృత్తిపరమైన సాధనలను మరింత ముందుకు తీసుకెళ్లేలా విద్యార్థులను ప్రొ. చెనప్ప ప్రోత్సహించారు. బోఎస్ చైర్మన్ ప్రొ. కె. కృష్ణ చైతన్య పాల్గొనే వారందరికీ, అతిథులకు మరియు నిర్వాహక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మరియు నెట్వర్క్లను నిర్మించడానికి ఒక వేదికను అందించడంలో ఇటువంటి ఉత్సవాల ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. విద్యార్థుల అభ్యాస అనుభవాన్ని సుసంపన్నం చేయడానికి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి వాణిజ్య శాఖ భవిష్యత్ ప్రణాళికలను కూడా ప్రొ. చైతన్య చర్చించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ & బిజినెస్ మేనేజ్మెంట్ తరపున యూసీసీ & బీఎం వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. జి. నరేష్ రెడ్డి నిర్వాహకులను అభినందించారు. మెరుగైన భవిష్యత్తు కోసం విద్యార్థులు మరింత పర్యావరణ స్పృహతో ఉండాలని ఆయన తన సందేశంలో కోరారు.


ప్రొ. వాణిజ్యా 2024 కన్వీనర్ ఐ. శేఖర్, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యాన్ని మరియు ఫెస్ట్ సమయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి పోటీని ప్రశంసించారు. సైద్ధాంతిక జ్ఞానం మరియు ఆచరణాత్మక అనువర్తనం మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇటువంటి సంఘటనల పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ప్రొ. శేఖర్ విజేతలను అభినందించారు. మరియు శ్రేష్ఠత కోసం కృషిని కొనసాగించమని పాల్గొనే వారందరినీ ప్రోత్సహించారు. స్పాన్సర్లు మరియు సహాయక సిబ్బంది వారి సహకారం మరియు సేవలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవంలో విద్యార్థుల ప్రతిభను, పోటీ స్ఫూర్తిని ప్రదర్శించే అనేక అధికారిక, అనధికారిక కార్యక్రమాలు జరిగాయి. మొత్తంగా రెండు విభాగాల్లోనూ రాణించిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వాణిజ్య 2024 విజయం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో శక్తివంతమైన విద్యా మరియు పాఠ్యేతర సంస్కృతిని హైలైట్ చేస్తుంది, ఇది తెలంగాణ విద్యార్థులలో సహకారం మరియు ఆరోగ్యకరమైన పోటీని పెంపొందిస్తుందన్నారు.



## మెగాస్టార్ ఎప్పుడూ ఫ్యామిలీ అంతా కలిసి వుండాలని కోరుకుంటారు: నిర్మాత బన్నీవాస్

మెగాస్టార్ చిరంజీవి గారు ఫ్యామిలీ అంతా కలిసి వుండాలని కోరుకుంటారని అన్నారు ప్రముఖ నిర్మాత బన్నీవాస్. శుక్రవారం జరిగిన 'ఆయ్' థీమ్ సాంగ్ లాంచ్ ప్రెస్‌మీట్ లో ఓ జర్నలిస్టు అడిగిన ఓ ప్రశ్నకు బన్నీవాస్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ '' ఫ్యామిలీలో కొన్ని సిట్యుయేషన్స్ వస్తాయి.. మోర్ దెన్‌ఎనీ థింగ్ వాళ్ల మధ్య వున్న రిలేషన్స్ కానీ, వాళ్ల ఫ్యామిలీలు కలిసే సిట్యుయేషన్స్ కానీ నేను 20 ఏళ్లుగా చూస్తూనే వున్నా. చిరంజీవి గారు ఎప్పుడూ కూడా ఫ్యామిలీ అంతా కలిసి వుండాలని కోరుకుంటారు. అంతేకాదు ప్రతి సంవత్సరం ఫ్యామిలీ అందరిని సంక్రాంతికి బెంగళూరుకు తీసుకెళతారు.కుదిరిన ప్రతి ఒక్కరు అక్కడికి వెళతారు. దానిని ఆయన ఓ సెలబ్రేషన్‌లా చేస్తాడు. దానికి కారణం ఫ్యామిలీ అంతా కలిసి వుండాలి అని ఆయన కోరుకోవడం. పిల్లలు ఎదిగినా.. ఎవరి ట్రాక్‌లో వాళ్లు వున్నా ఫ్యామిలీ అంతా కలిసి వున్నాం.. మేమంతా ఒక్కటే అనే మేసేజ్ బయటికి పంపిస్తుంటారు. వాళ్ల వాళ్ల వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఫ్యామిలీలో కొన్ని కొన్ని పరిస్థితులు వస్తాయి. ఫ్యామిలీ అంతా ఆ సిట్యుయేషన్స్‌ను ఫేస్ చేయాల్సి వస్తుంది.అంతా మాత్రాన ఇప్పుడున్న తాత్కాలిక ఎమోషన్స్‌ను బేస్ చేసుకుని మెగా ఫ్యామిలీకి ప్రజెంట్ సిట్యుయేషన్‌తో లింక్ చేయడం తెలివైన నిర్ణయం కాదని నా అభిప్రాయం. ఎందుకంటే వాళ్ల బాండింగ్ నాకు తెలుసు. వాళ్లు వాళ్లలో ఒక్కరికి ఏదైనా సిట్యుయేషన్ వచ్చినా ఎలా వుంటారో తెలుసు. ఒకే ఒక్క సిట్యుయేషన్ చాలు ఇప్పుడున్న అన్ని రూమర్స్ చెక్ పెట్టడానికి... నేను కూడా దాని గురించే వెయిటింగ్. మేము అందరం కోరుకునేది ఒక్కటే. ఆ కుటుంబం బాగుండాలని.. బాగుంటుంది కూడా. ఇలాంటి రూమర్స్...ఇవన్నీ పాసింగ్ క్లౌడ్స్'' అన్నారు.

## 'సరిపోదా శనివారం' నుంచి ఎస్‌జె సూర్య స్పెషల్ బర్త్‌డే గ్లింప్స్



నేచురల్ స్టార్ నాని 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. ఈ రోజు మేకర్స్ SJ సూర్య పుట్టినరోజు సందర్భంగా నాట్ ఏ టీజర్ అనే న్యూ వీడియోని రిలీజ్ చేశారు. చెడు బలపడినప్పుడు దాన్ని అంతచేసే పవర్ పడుతుందనే ఇంట్రస్టింగ్ వాయిస్ ఓవర్ తో వీడియో ప్రారంభమైయింది. బలహీనులపై తన ఆధిపత్యాన్ని చూపించే రూత్ లెస్ కాప్ గా SJ సూర్య పరిచయమయ్యారు. ఈ కథ నుంచి శ్రీకృష్ణుడు (నాని) తన సత్యభామ (ప్రియాంక మోహన్)తో కలిసి నరకాసురుడు (SJ సూర్య) ను ఎదుర్కోవడానికి వస్తున్నట్లుగా ప్రజెంట్ చేయడం క్యూరియాసిటీని పెంచింది. టేకాఫ్ నుండి చివరి వరకు వీడియో గ్రిప్పింగ్ గా వుంది. ఇద్దరు పవర్ ఫుల్ వ్యక్తుల మధ్య ఎపిక్ బాటిల్ గా వుండబోతోందని ప్రామిస్ చేస్తోంది. SJ సూర్య భయం పుట్టించేలా కనిపించగా, నాని తన టెర్రిఫిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో అద్భుతంగా ఉన్నారు. ఇద్దరూ తమ పవర్‌ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ లతో అదరగొట్టారు.



## సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' ఆగస్ట్ 5న రెగ్యులర్ షెడ్యూల్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్ గా డెబ్యు చేస్తున్నారు. నీరజ కోన, సిద్ధు స్టార్‌డమ్‌ను దృష్టిలో ఉంచుకుని పర్ఫెక్ట్ స్క్రిప్ట్‌ను రెడీ చేశారు. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమాలని నిర్మించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ ప్రాజెక్ట్‌ను చాలా గ్రాండ్ గా నిర్మిస్తోంది. ఈ చిత్రం ఇప్పుడు రోలింగ్ కి రెడీ అయ్యింది. 'తెలుసు కదా' రెగ్యులర్ షూటింగ్ ఆగస్ట్ 5 నుంచి ప్రారంభం కానుంది. ఈ కీలకమైన, లెన్తీ షెడ్యూల్‌లో టాకీ పార్ట్స్ తో పాటు సాంగ్స్ ని షూట్ చేస్తారు. హైదరాబాద్‌లో 30 రోజుల పాటు సాగే షెడ్యూల్ ఇది. మూవీ లీడ్ కాస్ట్ షూటింగ్‌లో పాల్గొంటారు. నిర్మాతలు ప్రీప్రొడక్షన్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. టైటిల్ గ్లింప్స్ గ్రాండ్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ని సూచిస్తుంది. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్స్ గా కనిపించనున్న ఈ సినిమా కోసం సిద్ధూ జొన్నలగడ్డ స్టైలిష్‌గా మేకోవర్ కానున్నారు. వైవా హర్ష కీలక పాత్రలో నటిస్తున్నారు.

## క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారికి సర్ప్రైజ్ ఇచ్చిన అడివి శేష్



హీరో అడివి శేష్ మరోసారి తన గొప్ప మనసును చాటారు. మంచి మనసుతో స్పందించడంలో ఎప్పుడూ ముందుండే శేష్ ఇటీవల క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్ని పాపతో రోజంతా సమయాన్ని గడిపారు. ఇండస్ట్రీకి చెందిన ఒక సన్నిహిత వ్యక్తి ద్వారా ఈ చిన్ని అభిమాని గురించి తెలుసుకున్న శేష్, త్వరగా ఆమె, కుటుంబ సభ్యులని సంప్రదించారు. వీడియో కాల్స్ ద్వారా కనెక్ట్ అయ్యారు. చిన్నారి మెసేజులకు రిప్లేయ్ ఇచ్చారు. చిన్నారి కోసం ఒక క్యూట్ సర్ ప్రైజ్ ప్లాన్ చేశారు. ఒక హోటల్‌లో ఫ్యామిలీ కోసం డే అవుట్ ని ప్లాన్ చేసి, అక్కడ చిన్నారిని కలసి సర్ప్రైజ్ చేశారు. పాపతో రోజంతా సరదాగా ఆడుతూ గడిపారు. చిన్నిపాప, ఆమె కుటుంబ సభ్యులతో ఎప్పుడూ సన్నిహితంగా ఉంటున్న శేష్, అవసరమైనప్పుడు తన సపోర్ట్ ఉంటుందని చెప్పారు. కన్సల్టేషన్ కోసం హైదరాబాద్‌కు వచ్చినప్పుడు వారిని మళ్లీ కలుసుకున్నారు. శేష్‌కి డై హార్డ్ ఫ్యాన్ అయిన ఆ చిన్నారి తన అభిమాన హీరోని కలవాలని చాలా కాలంగా కలలుకంది. ఆమె పరిస్థితి తెలుసుకున్న శేష్, ఆమె కలను నిజం చేయాలని నిర్ణయించుకున్నారు. స్క్రీన్ మీదే కాదు, అఫ్ స్క్రీన్ లోనూ లార్జర్ దెన్ లైఫ్ హీరోగా తన గొప్ప మనసుని చాటారు శేష్.



## బాలీవుడ్ వైపు నడిపించింది అదే! : అనన్యాపాండే

'లైగర్'తో తెలుగు ప్రేక్షకులను పలకరించిన బాలీవుడ్ భామ అనన్యపాండే. ప్రస్తుతం ఈ స్టార్‌కిడ్‌కి బాలీవుడ్ అవకాశాలకు కొదవలేదు. త్వరలో 'కాలీ మీ బే' అనే వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ఈ అమ్మడి చేతిలో రెండుమూడు సినిమాలు కూడా ఉన్నాయి. తాజాగా అనన్య ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను నటిని కావడానికి ప్రేరేపించిన అంశాల గురించి ఆసక్తికరంగా చెప్పింది. 'చిన్నప్పట్నుంచి నటన అంటే పిచ్చి. అది ఏ స్థాయిలో ఉంటే, ఎదుటివారి దృష్టిని ఆకర్షించడానికి తరచుగా మా అన్నయ్య, చెల్లితో గొడవ పడేదాన్ని. వాళ్లను కొట్టేదాన్ని కూడా. కానీ నాది నటన అని వాళ్లకు తెలిసిపోతుండేది. చివరకు నిజంగా కొట్టుకున్నా నటనే అనుకునేవారు. ఆ నటనే నన్ను బాలీవుడ్‌వైపు నడిపించింది. ఒకరిని ఇమిటేట్ చేయడం అన్నా, అందర్నీ కూర్చోబెట్టి కథలు చెప్పడం అన్నా నాకిష్టం.' అని చెప్పుకొచ్చింది అనన్యపాండే.

## రాజ్ తరుణ్ "పురుషోత్తముడు" ట్రైలర్ లాంఛ్



రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "పురుషోత్తముడు". ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్ గా పరిచయమవుతున్నారు. "ఆకతాయి", "హమ్ తుమ్" చిత్రాలతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రామ్ భీమన "పురుషోత్తముడు" సినిమాను రూపొందిస్తున్నారు. ప్రకాష్ రాజ్ , మురళి శర్మ, రమ్య కృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్ తో రూపొందిన ఈ సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు "పురుషోత్తముడు" చిత్ర ట్రైలర్ ను సినిమా యూనిట్ సమక్షంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ప్రకాష్ తేజావత్ మాట్లాడుతూ "పురుషోత్తముడు" సినిమా ట్రైలర్ మీకు నచ్చిందనే ఆశిస్తున్నాను. అన్ని వర్గాల ఆడియెన్స్ నచ్చేలా సినిమాను రూపొందించారు మా డైరెక్టర్ రామ్ భీమన. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "పురుషోత్తముడు" సినిమా మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఈ నెల 26వ తేదీన థియేటర్స్ లో తప్పకుండా చూస్తారని కోరుకుంటున్నా. అన్నారు. నిర్మాత డా.రమేష్ తేజావత్ మాట్లాడుతూ "పురుషోత్తముడు" ట్రైలర్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే సంతోషంగా ఉంది. ఈ పాజిటివ్ రెస్పాన్స్ థియేటర్స్ లోనూ రిపీట్ అవుతుందని ఆశిస్తున్నా. "పురుషోత్తముడు" సినిమా నిర్మించడం నా కల. నిర్మాతగా ఒక మంచి మూవీ చేశామని నమ్ముతున్నాం. సకుటుంబంగా మా సినిమాకు రండి మీరంతా తప్పకుండా ఎంజాయ్ చేసేలా "పురుషోత్తముడు" సినిమా ఉంటుంది. అన్నారు.



## ఆగస్ట్ 9న 'కమిటీ కుర్రోళ్ళు' విడుదల

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. పద్మజ కొణిదెల,జయలక్ష్మి అడపాక నిర్మాతలు. గ్రామీణ నేపథ్యంలో ఫ్రెండ్ షిప్, లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా సినిమాను రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, లిరికల్ సాంగ్స్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఆగస్ట్‌లో వచ్చే ఫ్రెండ్ షిప్ డే వీక్ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం ఆగస్ట్ 9న విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో... చిత్ర సమర్పకురాలు నిహారిక కొణిదెల మాట్లాడుతూ ''మా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ తొలి చిత్రం కమిటీ కుర్రోళ్ళు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ జయలక్ష్మిగారితో కలిసి ఈ సినిమాను నిర్మించటం చాలా హ్యాపీగా ఉంది. న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయాలనే ఆలోచనతో ఎక్కువ మంది కొత్త వాళ్లతోనే సినిమాను పూర్తి చేశాం. యదు వంశీగారు మంచి ప్లానింగ్‌తో సినిమాను అనుకున్న సమయంలోనే పూర్తి చేయటం విశేషం. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అందరికీ నచ్చే సినిమాతో ఆగస్ట్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం'' అన్నారు. చిత్ర దర్శకుడు యదు వంశీ మాట్లాడుతూ '' 11 మంది హీరోలు, 4 హీరోయిన్స్‌ని పరిచయం చేస్తున్నాం. వారి మధ్య స్నేహం, భావోద్వేగాలు, ప్రేమ, పల్లెటూరిలోని రాజకీయాలు, యువత పడే సంఘర్షణ అన్నింటినీ ఈ చిత్రంలో చూపించబోతున్నాం. ఆగస్ట్‌లో ఫ్రెండ్ షిప్ డే వారంలో ఆగస్ట్ 9న కమిటీ కుర్రోళ్ళు మూవీ రిలీజ్ అవుతుంది. ఫ్రెండ్స్ అందరితో కలిసి చూసి ఎంజాయ్ చేసేలా, సెలబ్రేట్ చేసుకునేలా సినిమా ఉంటుంది'' అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.